VISALAANDHRA Phone 6376

ఉదయం

Regd No. H. 203

ఫోన్ నెం 4134 & 5948

విశాలాంధ్ర

702472

సంపుటి 16, సంచిక 270] విజయవాడ 23—12—1966 శుక్రవారం [6 పేజీలు 10 పై.

'విశాలాంధ్ర' చందా వివరాలు

దిన పత్రిక 12 పైసలు; ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజెంటు ద్వారా		పోస్టు ద్వారా
నెలకు	రు. 3-75	...	రు 4-25
3 నెలలకు	రు. 11-25	...	రు. 12-75
6 నెలలకు	రు. 22-00	...	రు 25 50
సంవత్సరానికి	రు. 44-00	...	రు. 51-00

వివాహాది శుభకార్యములకు మరియు పట్టుచీరలకు
మెహర్ క్లాత్ షాప్ విజయవాడ-2
ప్రో: షేఖ్ రామ్ మోహన్ రావు & కం

వియత్నాంలో అమెరికా సామ్రాజ్యవాదుల మారణ హోమం

గత అయిదేండ్లలో విమానాయుధులకు, బాంబు దాడులకు 10 లక్షల మంది బాలల ఎర

ఈ హత్యాకాండను వివరిస్తూ న్యూయార్క్ మాసపత్రికలో సచిత్ర వ్యాసం

న్యూయార్క్, డిసెంబరు 22

దక్షిణ వియత్నాంలో అమెరికా సామ్రాజ్యవాదులు కొనసాగిస్తున్న మానవ మారణ హోం గురించి మెర్సీ కళాశాల పరిశోధన, అధ్యయన కేంద్రం డైరెక్టర్ విలియమ్ పెప్పర్ "రాంపార్ట్స్" మాస పత్రికలో ఒక వ్యాసం రాశారు

అమెరికా ఘోరకలిని ఆయన ఈ వ్యాసంలో నగ్నంగా సచిత్రంగా రుజువు చేశారు.

గత 5 ఏండ్లలో అమెరికా సామ్రాజ్యవాదుల బాంబుల బారిన పడినవారిలో 2 లక్షల 50 వేలమంది పసిబాలలు బలిఅయినారనీ, మరో 7 లక్షల 50 వేలమంది గాయపడి వికలాంగులై, జీవితాంతం పనికిరాకుండా తయారైనారని ఆయన తెలిపారు.

అమెరికన్ బాంబులకు ముక్కలు ముక్కలై పోయిన బాలలకళేబరాలూ, తుపాకీ తూటాలకు నాపాంబాంబులకు చిత్రవధ అయినబాలలకళేబరాల అవశేషాలనూ చూసి పోలీసులు సైతం ఈ వ్యాసంలోపాటు ఆయన ప్రకటించారు.

నాపాంబాంబువాయువు సోకి పూర్తిగా కొరుక్కుపోయిన దేహాలు, దేహసంబంధ్వంసమయి మిగిలిన ముక్కలూ, తుపాకీ గుండ్ల దెబ్బలకు ధ్వంసమైన ముఖాలున్న చిత్రాలు అమెరికలో ప్రచురించారు. కాళ్ళు, చేతులు లేని బాలబాలికల, ఇనుప కంచెలకు అతుక్కుపోయిన పసిబాలల చిత్రాలను ప్రచురించారు.

మృగుడైన వాడికోబాలు నాపాం బాంబు ప్రయోగంవలన శరీరాంగాలను కోల్పోయిన వారుగాని, గాయపడినవారుగాని 7,50,000 మందికి పైగా ఉన్నారని తెలిపారు.

నాపాం వాయువుకోసం లోగొలుగుగైనవారు వేలకొలది ఆసుపత్రులలో క్రిక్కిరిసిపోయారని ఆ వ్యాసంలో పేర్కొన్నారు.

ఈ సంఘటనలను ప్రపంచ దృష్టికి పోనుంచి మనగు పరచాలని వాషింగ్టన్, సైగాన్ వర్గాలు వాంఛిస్తున్నాయి.

10 సంవత్సరాల వయస్సున్న బాలికలను వేలాదిగా పెద్ద వస్త్రాలలో నిర్బంధించి వ్యభిచారిణులుగా మారుస్తున్నారని వ్యాసకర్త పెప్పర్ తెలిపారు. యువకులలో నిరాశ, నిస్పృహలు జనించి ఒంటరిగాగని, సమూహంగాగాని, ఆత్మ హత్యలకు పాల్పడుతున్నారు.

కొన్ని ప్రాంతాలలో ప్రతి మనుషులోనూ సగం జనాభా వరకు ఆత్మహత్యకు పాల్పడుతున్నారని ఆయన పేర్కొన్నారు.

పెప్పర్ నివేదికను - చిత్రాలను బ్రతిన బాల బాలికల నిధి డైరెక్టరయిన హెన్రీ బ్రాయిస్కీకి రాంప్స్ మాసపత్రిక పంపించింది. ఈ విషయమై అత్యవసరంగా, ప్రత్యక్ష విచారణ జరిపి వియత్నాం యుద్ధానికి గురవుతున్న బాలబాలికల జీవితాలు రక్షించుకు సత్వర చర్యలను సిఫారసు చేయాలని ఆ పత్రిక బ్రతిన బాలబాలికల నిధి డైరెక్టరుకు విజ్ఞప్తి చేసింది.

10 వేలమందికి పైగా బాల బాలికలు తమ జీవితావసరాలను కోల్పోయి, కాందిశీక శిబిరాలలోనూ, అనాథ శరణాలయాలలోనూ ఉంటున్నారు.

10 వేలమంది వికలమైతేనే స్థితికివచ్చి పట్టణాలలో సంచరిస్తున్నారని, 1961 నుంచి వియత్నాంలో 4,15,000 మంది పౌరులు మృతిచెందారని పెప్పర్ తెలిపారు.

దక్షిణ వియత్నాం జనాభాలో సగంవరకు 16 సంవత్సరాలకన్న తక్కువ వయస్సువారేనని 16 సంవత్సరాలకు పైబడిన పురుషులందరూ యుద్ధంలో పాల్గొంటున్నారు. గ్రామాలపై జరిపిన బాంబుదాడులకు 70 శాతం బాలబాలికలు గురవుతున్నారు. ప్రభుత్వ వ్యతిరేక శిబిరాలు ఉన్నాయనే అనుమానంపై డాక్టర్లను మందులనుగాని, దుస్తులనుగాని సైగాన్ ప్రభుత్వం యివ్వడం లేదు.

ప్రజలకు మందులు యివ్వడానికి తయారయిన కొన్ని సంస్థల వారిని రాజకీయ కారణాల పేరుతో అనుమతించడంలేదు 1965లో స్వీడన్ సంస్థ ఒకటి నాపాం బాంబులకు గురైనవారి సహాయార్థం లోక్సభ దానికి అమెరికా అనుమతిని కోరగా స్పష్టంగా నిరాకరించారని పెప్పర్ తన నివేదికలో పేర్కొన్నారు.

అంతర్జాతీయ కంట్రోలు కమిషన్‌కు ఉత్తర వియత్నాం నివేదన

హాంకాంగ్, డిసెంబరు 21

డిసెంబరు 13 వ తేదీన హనోయ్ మరియు హైఫాంగ్ నగరాలపై జరిగిన అమెరికా బాంబుదాడులను గురించి ప్రత్యక్ష అవార్త

(మిగతా 2 వ పేజీలో)

భూగర్భంలో అమెరికా అణ్వాస్త్ర పరీక్ష

లాస్‌వెగాస్ (నెవాడా), డిసెంబరు 22

అమెరికా నిన్న నెవాడా ప్రాంతంలో భూగర్భంలో అత్యంత ప్రేలుడు శక్తిగల అణ్వస్త్ర పరీక్ష జరిపింది

ఈ అణుబాంబు హిరోషిమాలో అమెరికా ప్రయోగించిన అణ్వస్త్రం కంటే అనేక రెట్లు ఎక్కువ విధ్వంసకశక్తి కలిగి వున్నదని భావించబడుతున్నది.

40 అసెంబ్లీ, 6 పార్లమెంటు సీట్లకు రిపబ్లికన్ పార్టీ పోటీ

ఎల్లారెడ్డి నుండి కళేశ్వరబాయి పోటీ

హైదరాబాద్, డిసెంబరు 21

రానున్న సాధారణ ఎన్నికలలో రిపబ్లికన్ పార్టీ ఆంధ్రప్రదేశ్‌లో 40 అసెంబ్లీ స్థానాలకు, 6 పార్లమెంటు సీట్లకు పోటీ చేయనున్నది.

ఏ స్థానాలలో తమ పార్టీ గెలుపొందడానికి మంచి అవకాశాలున్నవో ఆ స్థానాలలో తమ పార్టీ పోటీ పెడుతుందని ఆంధ్రప్రదేశ్ రిపబ్లికన్ పార్టీ అధ్యక్షుడు, పార్లమెంటరీ పార్టీ నాయకుడు అయిన శ్రీ వి. వి. రమణయ్య నేడిక్కడ తెలియజేశారు.

27 స్థానాలలో పోటీచేస్తున్న అభ్యర్థుల పేర్లను మరో నేడిక్కడ ప్రకటించారు.

పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీమతి కళేశ్వరీబాయి నిజామాబాద్‌లోని ఎల్లారెడ్డి నియోజకవర్గంనుండి పోటీ చేస్తున్నది. ఆ స్థానంలో సోషల్ సర్వీస్ మంత్రి శ్రీమతి సదాలక్ష్మి కాంగ్రెసు అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.

నర్సాపూర్ పార్లమెంటు నియోజకవర్గం నుండి శ్రీ సి. లక్ష్మయ్య పోటీచేస్తున్నారు.

జియో ఫిజికల్ పరిశోధనాసంస్థ నూతన భవనాలు ప్రధానిచే శంకుస్థాపనకు నిర్ణయం

హైదరాబాద్, డిసెంబరు 22

నేషనల్ జియో ఫిజికల్ పరిశోధనా సంస్థ లేబొరేటరీ భవనాలకు ప్రధాని ఇందిరాగాంధి జనవరి 3 వ తేదీన శంకుస్థాపన చేస్తారు.

ఈ సందర్భంలో జరిగేసభకు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహిస్తారు.

శాస్త్రీయ, సాంకేతిక పరిశోధనలకు అధ్యయన యీ పరిశోధనసంస్థ 1961 ఏప్రిల్‌లో ప్రారంభమయ్యింది.

ఈ సంస్థ ప్రాథమిక కేంద్రాన్ని 1962 ఫిబ్రవరిలో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో నెలకొల్పారు. 1964 జూలై వరకు దీనిలోపని కొనసాగే తలలో ఈ సంస్థ పనిచేసింది.

డాక్టర్ యమ్. యస్. కిషన్ పదవీ విరమణ చేసిన తర్వాత నూతన ఖనిజ వాయువుల కమిషన్ పరిశోధనా సంస్థ డైరెక్టర్ శ్రీ హరినారాయణ్ ఈ సంస్థ బాధ్యతలను 1964 లో స్వీకరించారు 1964 జూలైలో ఈ కేంద్రాన్ని ప్రాంతీయ పరిశోధనాలయం భవనాలలోకి మార్చారు.

ఆ తర్వాత క్రమంగా ఈ సంస్థ కార్యకలాపాలు అభివృద్ధి చెందాయి ప్రస్తుతం 70 మంది శాస్త్రవేత్తలు యిక్కడ పరిశోధనలు జరుపుతున్నారు.

ఈసంస్థకు మాగ్నెటిక్ పరిశోధనాలయం, పుంది సోలియోఫిజికల్ పరిశోధనాలయం ఎర్త్ క్వేక్ అబ్జర్వేటరీ నిర్మితమవుతున్నది.

తమ షరతులకు అంగీకరిస్తేనే రాజీ

ఉభయ కమ్యూనిస్టుపార్టీల మధ్య సద్దుబాట్లకు శ్రీ బసవపున్నయ్య ప్రతిపాదన

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, డిసెంబరు 22

ప్రతిపక్షాల మధ్య ఐక్యతకు కమ్యూనిస్టు పార్టీ అవరోధంగావున్నదని మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ మాకినేని బసవపున్నయ్య నేడిక్కడ పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ ఆరోపించారు.

తన సహజధోరణిలో శ్రీ బసవపున్నయ్య ప్రత్యర్థులపై దూషణలు విసుర్లు విసురుతూ రాష్ట్రంలో మార్క్సిస్టుపార్టీ ఎన్ని సీట్లకు పోటీ చేస్తున్నదీ తెలియనివారుగా ఐదుగురు వస్తారు. 70 సీట్లు తమ పార్టీ పోటీ చేయదలచిందనీ, ఈ సీట్ల విషయంలో రాజీ ప్రసక్తి లేదనీ, బసవపున్నయ్య అన్నారు ఈ 70 సీట్లలో ఒక్క సీటు అయినా వదిలే ప్రసక్తి లేదని చెప్పారు.

70 సీట్లను దుట్టుకోవడానికే వీలులేకపోతే, మరి రాజీ సంప్రదింపులు నేటి విషయంలో జరగాలని, విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆయన జవాబు చెప్పలేదు

ఈ 70 సీట్లలో 29 సీట్లను కమ్యూనిస్టు పార్టీ 1962 లో గెలుచుకున్నదని చెప్పారు. ఒంగోలు నర్తెనపల్లి నియోజకవర్గాలు ఈ 70 సీట్లలో లేవని బసవపున్నయ్య అన్నారు.

70 సీట్లు అంటూ తమ నాయకులు అనర్గళంగా మాట్లాడుతుండగా, మార్క్సిస్టు పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ నంబూరి ప్రసాదరావు రంగంలో ప్రవేశించి, 67 గురు అభ్యర్థుల్ని ఇప్పటికే ప్రకటించామనీ, మరో 8 సీట్లు పరిశీలనలో వున్నాయనీ అన్నారు దానితో మార్క్సిస్టులు పోటీచేసే సీటుసంఖ్య 78నుంచి 75కు పెరిగింది, అయితే రాజీకోసం నంచిగానుంటేలాగు, రాపన్న సీట నియోజకవర్గాలు తమవార్టి పనులుకోవచ్చునని శ్రీ ప్రసాదరావు అన్నారు.

ఈపరిస్థితిలో అసలు తమపార్టీ పోటీచేసే సీట్ల సంఖ్య 67. లేక 70 లేక వెయ్యి ఐదో తెలియని పరిస్థితి శ్రీ బసవపున్నయ్యకు ఎదురయ్యింది.

గందరగోళంనుంచి బయటపడటానికితమ వరకులకు కమ్యూనిస్టుపార్టీ అంగీకరించకపోతే, ఇంకా మరికొన్ని సీట్లలో పోటీ చేయనుంటానికి తమ పార్టీ నిర్ణయించుకోవచ్చునని బసవపున్నయ్య అన్నారు.

బందరు లోక్‌సభ సీటుకు తప్పకోటి

శ్రీ మోదూరి హనుమంతరావు గారుకు పోటీ చేయకపోతే బందరు నియోజక వర్గం నుంచి లోక్‌సభకు తాను పోటీ చేస్తానని బసవపున్నయ్య చెప్పుకున్నారు.

శ్రీయుతులు రణదివే గాని, నంబూరి పాడ్‌గారు లోక్‌సభకు పోటీచేసే ప్రసక్తి లేదని ఈ సందర్భంలో విలేకరుల ప్రశ్నలకు జవాబు చెప్పారు.

కమ్యూనిస్టు పార్టీ కాంగ్రెస్‌తో విడివిడి లేనంత బలంగా ఏకమయిందనీ, కాంగ్రెస్ వ్యతిరేకత అనేది కమ్యూనిస్టు పార్టీకి లేదని అన్నారు

1965 లో కేరళలో చేసిన "పాపాన్నే" యిప్పుడు దేశమంతటా చేయటానికి కమ్యూనిస్టులు సిద్ధపడ్డారని ఆరోపించారు.

ఇందుకు తార్కాణం మేమిచ్చిన పిలుపులకు అడిగిన ప్రశ్నకు జవాబు చెప్తూ, ముఖ్యంగా డి. యం. కె ముస్లింలీగ్, స్వతంత్ర పార్టీల ఐక్య సంఘంలో చేరటానికి కమ్యూనిస్టు పార్టీ తిరస్కరించిన్నదనీ సైగ కృష్ణమేనన్, సుబ్రమణియం, శ్రీపతి మిశ్రా, రాదాకృష్ణ, లాంటి

(మిగతా 5 వ పేజీలో)

వివాహం పట్ల కేథలిక్ మత గురువుల ఆసక్తి

కేర్సెవిడ్డి, డిసెంబరు 21

వచ్చి గడుక అనుమతించితే, అమెరికాలోని కేథలిక్ మత గురువులలో మూడింట ఒక వంతుమంది వివాహాలు చేసుకోవటానికి సిద్ధంగా వున్నట్లు సర్వేలో తేలింది.

మతబోధన సమయంలో వివాహం కాని మత గురువు చేసినంత చురుగా, వివాహితులయిన గురువు చేయలేకపోతే 54 శాతం మంది అంగీకరించారు.

మత బోధన బాధ్యతల్ని స్వీకరించకముందు స్వీకరించిన తర్వాతగాని వివాహ విషయంలో స్వేచ్ఛ వుండాలని 62 శాతం మంది అన్నారు.

కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులకు సూచనలు

హైదరాబాద్, డిసెంబరు 22

కమ్యూనిస్టుపార్టీ తరపున రానున్న ఎన్నికల్లో పోటీచేస్తున్న అభ్యర్థులు, రాష్ట్రపార్టీ కార్యాలయానికి తక్షణం మూడింట బడిన సమాచారం వెంటనే అందజేయాలని రాష్ట్రపార్టీ కార్యాలయం పేర్కొన్న ప్రకటనలో కోరింది.

1. పూర్తి అడ్రస్. (పిన్ నెంబరుతో సహా) టెలిగ్రామ్ అడ్రస్.

2. నియోజకవర్గ కేంద్ర ఎన్నికల కార్యాలయం అడ్రస్. ఆ కార్యాలయంలో వుండే వ్యక్తి పేరు.

పార్టీ కమిటీలు ఇంకా తమ పరిధిలో అంగాలను గమనం వుంచుకోవాలి;

ఎన్నికల కాలంలో అంటే డిసెంబరు 22 వ తేదీనుంచి రాష్ట్ర పార్టీ కేంద్ర కార్యాలయం విజయవాడలో వుంటుంది. ఈ కార్యాలయం నిర్వాహణ బాధ్యతలను శ్రీ జోస్యభట్ల సత్యనారాయణ చూస్తారు. కార్యాలయం విశాలాంధ్ర బిల్డింగ్స్‌లో వుంటుంది శ్రీయుతులు తరిమెల నాగిరెడ్డి సత్యనారాయణ, శ్రీ పైడి వి. కృష్ణారావులు ఈ కార్యాలయంలో వుంటారు.

హైదరాబాద్ కార్యాలయం రాష్ట్రపార్టీపరంగా ఆఫీసుగా పనిచేస్తుంది, ఆఫీసు నిర్వాహకులుగా శ్రీ ప్రతాపరెడ్డి వుంటారు.

శ్రీయుతులు నల్లపనిగిరి ప్రకాశరావు, డాక్టర్ రాజ్‌బహదూర్ గౌడ్, తమ్మారెడ్డి సత్యనారాయణ వీరి ముగురిలో ఒకరు అక్కడ వుంటారు.

ముఖ్యనిర్ణయాల విషయంలోనంగ్రహణపు లకు రాష్ట్రకమిటీలు విజయవాడ కార్యాలయంతో మాట్లాడాలి.

సాహిత్యం వగైరా అన్నిజిల్లా మీటింగులు మిగతా తెలంగాణా జిల్లాలకు హైదరాబాద్ నుండి పంపిణీ అవుతుంది, మిగతా జిల్లాలకు విజయవాడనుంచి జరుగుతుంది.

హైదరాబాద్ ఆఫీసుతో పోస్టద్వారా సంప్రదించదలచినవారు 32473 నెంబరుకు పోస్టు చేయాలి. 'కమ్యూనిస్టు హైదరాబాద్' అడ్రస్సు టెలిగ్రామ్ చిరునామా వుంటాయి. పూర్తి అడ్రస్ వ్రాయనక్కరలేదు

విజయవాడ ఆఫీసు పోస్టు నెంబరు త్వరలోనే ప్రకటించబడుతుంది. ఈలోగా 6376 నెంబరు పోస్టు చేయాలి

ఎప్పటికప్పుడు నియోజకవర్గంలో పరిస్థితి గురించి కేంద్ర కార్యాలయానికి రిపోర్టులు పంపుతుండాలి.

గ్రీసులో నూతన ప్రభుత్వం ఏర్పాటు

స్టెఫానో పాలిస్ మంత్రివర్గం రాజీనామా

పిమ్మట జీన్ పాలస్‌కు రాజు ఆదేశం

ఎథెన్స్, డిసెంబరు 22

గ్రీసులో నూతన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవలసినదిగా రాజు కాన్‌స్టాంటిన్ తనను ఆదేశించారని గ్రీస్ బ్యాంక్ గవర్నరు జీన్ పాలస్కోపోలస్ నిన్నిక్కడ చెప్పారు

రాజ ప్రసాదంలో రాజు కాన్‌స్టాంటిన్‌తో రెండు గంటలపాటు చర్చలు జరిపిన అనంతరం పాలస్ ఒక ప్రకటనచేస్తూ నూతన ప్రభుత్వం ఏర్పాటుచేయాలని తనకు అధికారం ఇచ్చారని తెలిపారు.

నూతన మంత్రివర్గం 22 వ తేదీన ప్రమాణ స్వీకారం చేస్తుందనినూడా ఆయన అన్నారు.

గత 13 మాసాలలో గ్రీసులో ఏర్పడిన ప్రభుత్వాలలో ఇది మూడవ ప్రభుత్వం అవుతుంది.

1965 సెప్టెంబర్‌లో వసాంద్రియో ప్రభుత్వం భర్తరఫ్ అనంతరం స్టెఫానో పాలిస్ నాయకత్వాన మిశ్రమ ప్రభుత్వం ఏర్పడింది. ఆ ప్రభుత్వం పార్లమెంటు లోనూ విశ్వాసం నమ్మకం పొందింది.

పౌలి వార్తలు

ఏథెన్సు, డిసెంబరు 22

గ్రీక్ ప్రధాని స్టీఫెన్ స్టెఫానో పౌలిస్ ఆయన మంత్రివర్గం రాజీనామాను రాజు కాన్‌స్టాంటిన్‌నిన్న అంగీకరించారు.

స్టెఫినోపౌలిస్ మంత్రివర్గంనుండి నేషనల్ రాడికల్ యూనియన్‌పార్టీ ఉపసంహరించుకున్న పరిణామం స్టెఫానో పౌలిస్ ప్రభుత్వం పతనమైంది.

గ్రీసు సైన్యాధికారులూ వసాంద్రియో మంత్రిపదానికి మధ్య విభేదాలు తీవ్రస్థాయినందుకున్న పరిణామం వసాంద్రియో మంత్రివర్గాన్ని రాజు బర్తరఫ్ చేసినప్పుడు 1965 సెప్టెంబరు 17 న స్టెఫానోపౌలిస్ మంత్రివర్గం ఏర్పడింది.

1965 కు పూర్వము స్టెఫానో పౌలిస్ సైతం వసాంద్రియో పార్టీ అయిన సెంటర్ యూనియన్ పార్టీ సభ్యులుగా వుండేవారు.

ఏథెన్స్ నగరంలో జరిగిన నౌకా ప్రమాదం విషయమై స్టెఫానో పౌలిస్ నాయకత్వాన గల మిశ్రమ ప్రభుత్వంలో రాజకీయ కలతలు ఏర్పడినాయి. పరిణామంగా ఈ మంత్రివర్గంలోని మితవాద పక్షమైన నేషనల్ రాడికల్ యూనియన్ వైదొలగడంతో ప్రభుత్వంలో సంక్షోభ చేర్పుకి పరిణామం ఏర్పడింది. ఆ ప్రభుత్వం రాజీనామా సమర్పించింది.

తైచుంగ్ కంటె ఎక్కువ పంట నిచ్చే వంగడం

హైదరాబాద్, డిసెంబరు 22

తైచుంగ్‌నేటివ్ కంటే 30 శాతం ఎక్కువ దిగుబడిని యిచ్చే, వంగడం వి. ఆర్. కి నైతులకు మూడు ముందు అందిస్తామని రాజేంద్రనగర్ వ్యవసాయ పరిశోధనా సంస్థ డాక్టర్ యస్ వి. యస్. శాస్త్రి నేడు పత్రికల వారికి చెప్పారు.

వి.ఆర్.కి వంగడం తైచుంగ్‌నేటివ్‌కంటే తెగుళ్ళను బాగా తట్టుకోగలదని, తైచుంగ్ వంగడానికి వేసే బలం వేస్తే అంతకంటే 30 శాతం రాబడిని ఎక్కువ పొందుతుందని ఆయన చెప్పారు.

ఈ వంగడాన్ని ప్రయోగాత్మకంగా దేశంలోని 20 కేంద్రాలలో వాడామని చెప్పారు.

1966-67 రబీ సీజన్‌లో 3 టన్నుల విత్తనాలను వాడి 1967 కరీఫ్ సీజన్‌నాటికి 2 వేల టన్నుల విత్తనాలు సిద్ధంచేయ సంకల్పించామని చెప్పారు.

రబీ సీజన్‌లో ఈసంట వేయగా రాజేంద్రనగర్ క్షేత్రంలో హెక్టార్ 7758 కిలోల చొప్పున పండింది. తైచుంగ్‌నేటివ్ 5471 కిలోలు పండింది.

దీక్ష విరమించమని ఫతేసింగ్‌కు మరోసారి ప్రధాని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెంబరు 22

నిరాహార దీక్షను విరమించ వలసిందిగా ప్రధాని ఇందిరా గాంధి యీ రోజు మరోసారి అకాలీ నాయకుడు సంత్ ఫతేసింగ్‌కు విజ్ఞప్తి చేశారు.

శాశ్వతగా ఫతేసింగ్ వ్రాసిన లేఖకు సమాధానంగా పంపిన లేఖలో ఇందిరాగాంధి ఈ విజ్ఞప్తి చేశారు.

నిన్న టి పత్రికా గోష్ఠిలో వివరించిన మేమిరిగానే పంజాబ్ విషయంలో కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఇందిరాగాంధి తన లేఖలో పేర్కొన్నారు.

ఇందిరాగాంధి వ్రాసిన లేఖను ప్రత్యేక వార్తాహరుడు ఢిల్లీనుంచి చండీగఢ్ తెచ్చారు.

రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆ లేఖను స్వయంగా ఫతేసింగ్‌కు అందజేశారు.

ప్రధాని లేఖ అందిన వెంటనే, అకాలీ కార్యవర్గం సమావేశమయ్యింది.

కాంగ్రెసుకు శ్రీ మీనన్ రాజీనామా

న్యూఢిల్లీ, డిసెంబర్ 22

శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడు కాంగ్రెస్‌పార్టీలో తమ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామాయిస్తూ, ఢిల్లీ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షునికి లేఖ రాశారు.

కుకటపల్లి ఆర్. టి. సి. డిపో ఉద్యోగుల సమ్మె: 60 బస్‌లుబంద్

హైదరాబాద్, డిసెంబరు 22

ఉద్యోగుల పట్ల డిపో మేనేజరు ప్రదర్శిస్తున్న అనుచిత వైఖరికి అసమ్మతిగా రోడ్ రవాణా కార్పొరేషన్ కుకట్‌పల్లి డిపో సిబ్బంది అంతా యీ రోజు సమ్మె చేశారు.

పరిణామంగా 60 బస్సులు లైన్ మీదకు వెళ్ళకుండా నిల్చిపోయాయి. ఒక డ్రైవర్ పట్ల డిపో మేనేజరు అనుసరించిన తీరు పరిణామంగా ఈ సమ్మె జరగినట్లు ఉద్యోగుల ప్రతినిధుల ద్వారా తెలుస్తున్నది.

అకస్మాత్తుగా బస్సులు ఆగిపోవటంతో మైదాన్ పేట, విజయనగర్ కాలనీ, కుకట్‌పల్లి పారిశ్రామిక ప్రాంతంలో ఆఫీసులకు వెళ్ళే ఉద్యోగులు ఇబ్బందిపడ్డారు.

సమ్మె దష్టి ఎమర్జెన్సీ అని చెప్పటం మినహా ఇంతవరకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లగురించిగానీ, ఇతరవిషయాలగురించి గాని కార్పొరేషన్ అధికారులు ఏమీ చెప్పలేదు.

డిపో మేనేజర్ అధికారాలను కొంత తగ్గించాలని ఉద్యోగుల యూనియన్ దీర్ఘకాలంగా డుపుతున్న సంగతి పాఠకులకు విదితమే.

సాయంత్రం నాలు తర్వాత తిరిగి బస్సులు తిరగటం మొదలయ్యాయి.

పూరీ శంకరాచార్య 32వరోజు నిరశనదీక్ష

పూరీ, డిసెంబరు 21

పూరీ శంకరాచార్యులవారు నిరశనవ్రతం ప్రారంభించి నేటికి 32వ రోజు.

అనారోగ్యంతో బాధపడుతూ వున్నట్లు వక్కాణి తెలుసుకోవడానికి వచ్చిన వారితో పూరీ శంకరాచార్య చెప్పినట్లు ఆయనను ఎక్కించిన ప్రభుత్వ అంబులెన్సు డాక్టరు తెలిపారు. గత మూడు రోజులుగా ఆయనను పరీక్షించడం కాలేదు.

ఆయన పక్కమీద పడుకునేవుంటూ మాట్లాడడం మానివేశారు.

2 లక్షల టన్నుల సోవియట్ గోధుమ కాన్కా

న్యూఢిల్లీ, డిసెంబరు 22

భారతదేశం ప్రస్తుతం ఎదుర్కొంటున్న తీవ్ర కొరతదృష్ట్యా, సోవియట్ యూనియన్ 2 లక్షల టన్నుల గోధుమను కాన్కాగా యిస్తున్నది.

ఈ విషయాన్ని సోవియట్ ప్రధాని కోసిగిన్, భారత ప్రధాని ఇందిరాగాంధికి యీరోజు ఒక సందేశం ద్వారా తెలియజేశారు

సోవియట్ ప్రధాని పంపిన సందేశాన్ని ఢిల్లీలోని సోవియట్ దౌత్య ప్రతినిధి నికోలాయ్ సెమిర్‌కోవ్ ఇందిరాగాంధికి అందజేశారు.

రెండు లక్షల టన్నుల గోధుమను భారతదేశానికి పంపవలసిందిగా ఆయా సంస్థలకు సోవియట్ ప్రభుత్వం ఆదేశాలు పంపించిందని కోసిగిన్ తన సందేశంలో తెలిపారు ఈ గోధుమ రవాణా ఖర్చులనుకూడా సోవియట్ యూనియనే భరిస్తుంది.

కంకి-కొడవలి

కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల గుర్తు

అయ్యో... రాను రాను... ఈ రోజుల్లో కన్నెపిల్లవారో... పిల్లతల్లివారో... తెలుసుకోవడం మహాకష్టంగావుంది! పెళ్ళిళ్ళపేరయ్యగా నే పడ్డ తికమకలు చెప్పతరం కాదు...

శ్రీమతి

పత్రంలో చూడవలసిందే!

విశాలాంధ్ర

సత్తనడక

కాంగ్రెస్ ప్రభుత్వహయాంలో ఆంధ్రరాష్ట్రి భవిష్యత్తు ఎలా ఉండనున్నదో, తాజాగా వెలువడిన నాలుగో ప్రణాళికా కేటాయింపుల ద్వారానే పెద్దలకి కాగలదు.

నాలుగో ప్రణాళికకు 625 కోట్ల రూపాయలు కేటాయించాలని రాష్ట్రి ప్రభుత్వం మొదటినుండి కోరుతున్నది కాని మొత్తం ప్రణాళిక భవిష్యత్తే అంధకారబంధురంగా ఉన్నందున, రాష్ట్రి ప్రణాళికల్లో కోతతప్పదని కేంద్రం ఒత్తిడి తెచ్చింది. ఫలితంగా ఇప్పుడు రాష్ట్రి ప్రణాళికా కేటాయింపు 522 కోట్లకు కుదించబడ్డది.

ఇందులో కేంద్రం వాటా 280 కోట్లు. మిగతా 242 కోట్ల రూపాయల మొత్తాన్ని రాష్ట్రి ప్రభుత్వం సేకరించాలి. ఈ ధనాన్ని రాష్ట్రి ప్రభుత్వం సమకూర్చుకోటం సందేహాస్పదం.

ప్రణాళికలో కోత ఫలితంగా అన్నిటికంటే ఎక్కువ నష్టపడేవి కరువు నివారణపథకాలు. మొదట్లో కరువు నివారణపథకాలకు 10 కోట్లు కేటాయించాలని రాష్ట్రి ప్రభుత్వం ఆశించింది. ఇప్పుడా మొత్తాన్ని 50 లక్షలకు కుదించారు అనగా ఇరవై వంతులు కోత పెట్టారన్న మాట,

రాయలసీమ కరువు నివారణకు బృహత్పథకాలరచన అంటూ ఒక ఏడాది పైగా ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి ఏవేవో ప్రకటనలు, ప్రసంగాలుచేస్తూనే ఉన్నారు. ఇప్పుడు బృహత్పథకం కాదు కదా, అసలు పథకమే లేకుండా పోయింది, 50 లక్షల కేటాయింపు కరువు నివారణకు ఏ మూలకు చాలదని వేరే చెప్పనక్కరలేదు.

రాయలసీమప్రజలు. కాంగ్రెసు ప్రభుత్వ హయాంలో, తమ భవిష్యత్తు ఎలా ఉండనున్నదో గ్రహించేందుకు ఇది చక్కని ఉదాహరణ.

వ్యవసాయోత్పత్తి పథకాలకు నాలుగో ప్రణాళికలో ప్రథమ స్థానం ఇస్తామంటూ మంత్రులు ప్రకటనలు చేస్తున్నారు. కాని కేటాయింపులలో ఆ సూచనలేవీ లేవు, నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు 65 కోట్లు, పోచంపాడుకు 15 కోట్లు కేటాయించామని ప్రభుత్వం అంటున్నది.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు ప్రథమదశ ఇంకా నాలుగేండ్లకు కాని పూర్తికాదు. కాగా కేంద్రం కనుక తాను ఇవ్వదలచుకున్న 15 కోట్ల మొత్తాన్ని మూడేండ్లలోగానే ఇచ్చేటట్లు రాష్ట్రి ప్రభుత్వం ప్రయత్నం చేయనున్నదని రాష్ట్రి బాధ్యులు అంటున్నారు కాని గతానుభవం చూస్తే, రాష్ట్రం కోర్కెను కేంద్రం ఆమోదిస్తుందనే నమ్మకం ఏమాత్రమూలేదు నాగార్జున ప్రాజెక్టు బాధ్యతను కేంద్ర ప్రభుత్వం తీసుకోగూడదు. పోనీ రాష్ట్రానికి నిధులు సక్రమంగా సకాలంలో మంజూరు చేస్తుందా అంటే అదీలేదు. ఫలితంగా ఈ ప్రాజెక్టు నిర్మాణంలో ఇప్పటికే ఎంతో జాప్యం జరిగిన విషయం విదితమే. ఇకముందూ పరిస్థితి ఇలాగే ఉంటుంది తప్ప అభివృద్ధి అయ్యే సూచనలులేవు.

కేంద్ర ప్రభుత్వ వివక్షతోపాటు రాష్ట్రి ప్రభుత్వ అసమర్థత, అవినీతికూడా నాగార్జున ప్రాజెక్టు పనిని అడుగడుగునా మందుపడుతున్నది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రింద భూమిసాగుకు తాము ఇస్తున్న సహాయం దుర్వినియోగం కావటం లేదని, కనుక ఈ లోపాన్ని సవరించుకుంటేనే అదనపు నిధులు కేటాయిస్తాం తప్ప లేకపోతే

కొల్లి ప్రభృతుల విడుదలకై మునగచర్ల సర్పంచ్ డిమాండ్

జగ్గయ్యపేట, డిసెంబరు 22

ఆంధ్రలో జరిగిన ఉక్కు ఉద్యమ సందర్భంలో యువజన నాయకులు శ్రీ కొల్లి నాగేశ్వరరావు ప్రభృతులను ప్రభుత్వం అరెస్టు చేసి అక్రమంగా కేసులు బనాయించడాన్ని ఖండిస్తూ, వారి నందరినీ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కృష్ణాజిల్లా జగ్గయ్యపేట తాలూకా మునగచర్ల సర్పంచ్, నందిగామ పంచాయతీ సమితి సభ్యులు శ్రీ చిదుమామిళ్ళ విశ్వనాథరావు ఒక ప్రకటన చేశారు.

ఈ ఉద్యమ సందర్భంలో ప్రచారకులపై పోలీసులు జరిపిన కాల్పులపై న్యాయవిచారణ జరిపించాలని ఆయన తన ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రభుత్వం తాను బనాయించిన అక్రమ కేసులన్నింటినీ రద్దుచేసి, అరెస్టు చేసిన వారినందరినీ తక్షణమే విడుదల చేయాలని ఆయన కోరారు.

ఢిల్లీలో 141 మంది అరెస్టు

నిషేధాజ్ఞలను ధిక్కరించినందుకు

న్యూఢిల్లీ, డిసెంబరు 21

నేడు రాజధానిలోని వివిధ భాగాలలో నిషేధాజ్ఞలను ఉల్లంఘించినందుకుగాను 141 మందిని అరెస్టు చేశారు. వీరిలో 14 మంది స్త్రీలుకూడా వున్నారు. వీరు గోవధ నిషేధాన్ని డిమాండ్ చేస్తున్నారని పోలీసువర్గాల ద్వారా తెలుస్తున్నది.

గోరక్షణ సమస్యపై చర్చలకు ప్రధాని అంగీకారం

డిసెంబరు 25 వ తేదీన గోరక్షణ విషయమై ప్రధానితో సంప్రదింపవచ్చని గోరక్షణ కమిటీ అధ్యక్షుడు శ్రీ మునిసుశీల్‌సుమూర్తి ప్రధానమంత్రి కార్యాలయంనుండి ఒక లేఖ వ్రాశారు.

ఈ నెల ప్రారంభంలో కుమార్ వ్రాసిన లేఖకు సమాధానంగా ఈ ఉత్తరం వ్రాయబడింది.

సోవియటులో ఇద్దరు అమెరికా యువకులకు శిక్ష

దొంగతనం, కరెన్సీ చెలామణి నేరాలపై

లెనింగ్రాడ్, డిసెంబరు 22

సోవియట్ పర్యటనకై వచ్చిన అమెరికన్ యువకులు బూబ్‌లేనో రస్టమ్ దొంగ డబ్బు చెలామణి చేసినందుకూ, లెనిన్‌గ్రాడ్‌లోనిహోటల్‌లో ఒక ఎలెగుబంటి విగ్రహాన్ని దొంగిలించినందుకూ మూడు సంవత్సరాలపాటు శిక్ష విధించబడింది.

అతని సహయాత్రికుడు కార్ట్‌రాట్. గిల్‌మోర్‌కు ద్రవ్యమారకంనిబంధనలను ఉల్లంఘించి దొంగ కరెన్సీని చెలామణిచేసినందుకు వెయ్యిరూబుళ్ళ జరిమానా విధించబడింది.

లెనిన్‌గ్రాడ్ పట్టణ కోర్టులో త్రిసభ్య ట్రిబ్యునల్ మూడురోజులపాటు వీరి నేరాలగురించిన వాదోపవాదాలను విన్న అనంతరం ఈ శిక్ష విధించింది.

ఈ ఇరువురు అమెరికన్ యువకులూ ఈ నేరాలపై గత అక్టోబరు 1వ తేదీన అరెస్టు చేశారు. తదనంతరం వారిలో ఒకరికి జామీను యివ్వబడింది.

వోర్డమ్ కరెన్సీ నిబంధనలను ఉల్లంఘించి దొంగ కరెన్సీని చెలామణిచేసినందుకు మూడు సంవత్సరాల జైలుశిక్ష, ఎలుగుబంటి విగ్రహాన్ని దొంగిలించినందుకు 2 సంవత్సరాలు కఠిన శిక్ష విధించబడింది. ఈ రెండు శిక్షలు ఏకకాలంలో అమలు జరుగుతాయి.

వెయ్యి తులాల దొంగ బంగారం పట్టివేత

మద్రాసులో

మద్రాసు, డిసెంబరు 21

నేటిఉదయం మద్రాసు సెంట్రల్ స్టేషన్ వద్ద కేంద్ర ఎక్సైజ్ శాఖ వారు ఇద్దరి వ్యక్తుల నుండి 1000 తులాల విదేశీ బంగారాన్ని పట్టుకున్నారు. దాని విలువ 1,78,000 రూపాయలని అంచనా వేస్తున్నారు.

బంగారాధికుల సమావేశం సుమారో అర్ధరాత్రి తమ నిన్న ఇక్కడ జరిగింది, ఈసమావేశం మూడు గంటలపాటు జరిగింది.

సమావేశానంతరం విమాన బలగాల అధిపతి ఫ్లైట్ లూటెనెంట్ రస్టిన్ మార్షల్ రస్టిన్ మార్షల్ పత్రికలవారితో మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితిని అదుపులోనికి తేవడానికి తమ కృతనిశ్చయం ప్రకటిస్తూనే సైనికబలగాల అధీనంలోనుండ ఒక సంయుక్త ప్రకటన చేయగలరని తెలిపారు. ఆయన తన ప్రకటన ఎప్పుడుచేసేది తెలియరాలేదు.

మంత్రిమండలి సమావేశానంతరం విదేశాంగ మంత్రి ఆచార్య హుమాయూన్ కబీర్ అనగా రహస్యం కలుసుకొని విదేశీ స్త్రీలతో సుకర్నో సంబంధాల విషయం గురించి పత్రికలలో వస్తున్న వార్తలపై చర్చించారు. పైగా ఈ విషయమై విదేశీ పత్రికలలో వస్తున్న వార్తల నన్నింటినీ నేరుకోవాలని తాను పదేశాలలోని ఇండోనేషియా రాయబార్యాలకు ఆదేశాలు యిచ్చానని అన్నాడు.

భారత్‌ను మరింత పరాధీనస్థితికి లాగడానికి అమెరికా ఎత్తు

భారత ఆహార సమస్య పరిష్కారానికి కన్సార్టియం ఏర్పాటు అవసరమని రస్క్

వాషింగ్టన్, డిసెంబరు 22

భారతదేశ ఆహార సంక్షోభం అంతర్జాతీయ సమస్య అనీ, దీని పరిష్కారానికి కొన్ని ప్రపంచ దేశాలు బృందంగా ఏర్పడడమో, లేక ఒక కన్సార్టియంను నెలకొల్పడమో అవసరమనీ అమెరికా విదేశాంగశాఖమంత్రి డీన్ రస్క్ నిన్న ఇక్కడ చెప్పారు.

డీన్‌రస్క్ నిన్న ఇక్కడ పత్రికా సమావేశంలో మాట్లాడుతూ భారతదేశ ఆహార సమస్య పరిష్కారానికి అంతర్జాతీయ సహకారం అవసరమన్నారు.

భారతదేశ ఆహార సమస్యలో ఇతర దేశాలకు నైతిక సంబంధం ఉన్నదీ, అది అంతర్జాతీయ సమస్య అని ఆయన చెప్పాడు.

వచ్చే పది సంవత్సరాలలో ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకొనే దేశాలతో పాటు ఆహార ధాన్యాలను ఉత్పత్తిచేసే దేశాలలో సైతం తీవ్రమైన ఆహార సంక్షోభం తప్పదని ఆయన జోస్యం చెప్పాడు. ఈ పరిస్థితిని ఎదుర్కోవాలంటే సమన్వయ కృషి అవసరమని అన్నాడు.

ఈ విషయమై అమెరికా ప్రభుత్వం అనేక అంతర్జాతీయ సంస్థలతోనూ, విదేశీ ప్రభుత్వాలతోనూ సంప్రదించిందని, ఆహారోత్పత్తికి అవసరం సహాయకంగా ఎరువులను తదితర స్థానిక వనరులను సహాయం చేయమని కోరిందనీ ఆయన చెప్పాడు.

ఈ సమస్య పరిష్కారానికి కొన్నిరాష్ట్రాలతో బృందాన్ని ఒకరానిని ఏర్పరచవలసో లేక ఒక కన్సార్టియమను నెలకొల్పడమో జరగాలనేది తన అభిప్రాయమని రస్క్ చెప్పాడు.

స్నేహ, సౌహార్దపూరితమైన భారత్ - నేపాల్ వాణిజ్య సంబంధాలు

కాట్మండ్, డిసెంబరు 21

1960 మొదలు నేటివరకు భారత్ - నేపాల్ దేశాలమధ్య వాణిజ్య సంబంధాలు సౌహార్ద, స్నేహపూరిత వాతావరణంలో సాగుతున్నవి. నేడు కాట్మండులో భారత, నేపాల్ ప్రతినిధివర్గాలమధ్య జరిగిన చర్చలలో ఈ రెండు దేశాలమధ్య జరుగుతున్న వాణిజ్యాన్నిపై విధంగాసమీక్షించారు.

నేపాల్ పారిశ్రామికాభివృద్ధిని భారత్ ఎల్లప్పుడూ కాంక్షిస్తున్నదని భారతీయ ప్రతినిధివర్గ సభ్యుడు శ్రీ కె. బి. లాల్ అన్నాడు.

ఈ రంగంలో గనుక నేపాల్ పురోభివృద్ధిని సాధించినట్లయితే అది నేపాల్‌కేగాక భారత్‌కుకూడా గౌరవప్రదమన్నారు.

సింహళంలో తగ్గించిన రేషను పునరుద్ధరణకు విజ్ఞప్తి

ప్రతిపక్షాలచే

కొలంబో, డిసెంబరు 21

సింహళంలో కోతపెట్టిన బియ్యం రేషన్‌ను వెంటనే పునరుద్ధరించవలసిందిగా ప్రతిపక్షాలు నేడు సింహళ ప్రభుత్వాన్ని కోరాయి.

ప్రభుత్వం బియ్యం రేషను కోతను వెంటనే పునరుద్ధరించకపోతే, పార్లమెంటును రద్దుపరచి, ప్రభుత్వ విధానంలో ప్రవేశపెట్టిన తీవ్రమార్పుపై ప్రజల ఆదేశం తీసుకోవాలని వారు కోరారు.

ఇంతక్రితం 11 నెలలపాటు అమలు జరిపిన అత్యవసర పరిస్థితి రద్దయిన 12 రోజులకే తిరిగి అవాంఛనీయమైన, భయంకరమైన అత్యవసర పరిస్థితి ప్రకటించబడినదనీ వెంటనే అత్యవసర పరిస్థితిని రద్దుచేయాలనీ కూడా సింహళ ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి.

శ్రీలంక ప్రీడంపార్టీ, లంక సమసమాజ్ పార్టీ, సింహళ కమ్యూనిస్టుపార్టీలుచేసిన సంయుక్త ప్రకటనలో పై డిమాండుచేశాయి. ఈ సమస్యలపైన పార్లమెంటులో ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడతామనికూడా ఆ పార్టీలు తెలియజేశాయి.

కలకత్తా మునిసిపల్ కార్మికుల సమ్మె వాయిదా

కలకత్తా, డిసెంబరు 22

కలకత్తాలోని 21 వేలమంది మునిసిపల్ కార్మికులు సమ్మె చేయదలచినట్లు ఇచ్చిన సమ్మె నోటీసును ఉపసంహరించుకొని సమ్మెను వాయిదా వేశారు.

మునిసిపల్ ఉద్యోగుల, కార్మికుల యూనియన్ సంయుక్త కమిటీ ఈరోజు పై విధంగా తెలియజేసింది.

ఈ యూనియన్ డిమాండ్ చేస్తున్నకోర్కెలలో అధిక భాగాన్ని కార్పొరేషన్ అధికారులు పరిశీలిస్తామన్న దృష్ట్యా తాము సమ్మె నోటీసును ఉపసంహరించుకున్నామని ఈ యూనియన్ ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

ఈ సంయుక్తకమిటీ నేతలు మాట్లాడుతూ, పైచెల్లింపులు చేయాలనీ, డి. ఎ. చెల్లింపుల చేయాలనీ, తదితర కోర్కెలతో డిమాండుచేస్తున్నది.

డిటైన్ చెయ్యబడిన ప్రతిపక్షం వారి విడుదలకు విజ్ఞప్తి

శ్రీ నంధూరి, కె. ఎల్. గార్లచే

హైదరాబాద్, డిసెంబరు 21

ప్రివెంటివ్ డిటెన్షన్ పద్ధతిక్రింద అరెస్టు చేసిన ప్రతిపక్ష నాయకులను, కార్యకర్తలను విడుదల చేయవలసిందిగా రోడుకూ మార్క్సిస్టుపార్టీతరపున శ్రీ నంధూరి ప్రసాదరావు, ఎం.ఎల్.సి; శ్రీ కె. ఎల్. నరసింహం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి ఒక విజ్ఞాపనపత్రం యిచ్చారు.

ఉక్కుఫ్యాక్టరీ ఆందోళన సందర్భంగా డిటైన్ చెయ్యబడినవారిలో వివిధ ప్రతిపక్షాలు చెందినవారు లోక్‌సభ, శాసనసభకు పోటీచేయాలని వాంఛిస్తున్నారు ఉన్నారని తెలియజేశారు.

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో భూస్వాములు అవలంబిస్తున్న గూండాచర్యలకు స్వస్తిచెప్పి, ఎన్నికలు స్వేచ్ఛాపూరిత వాతావరణంలో జరిగేలా చూడవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

ఆంధ్ర నుండి కేరళకు బియ్యం తరలింపు

ఎర్నాకుళం, డిశంబర్ 21

ఆంధ్ర ప్రదేశ్‌లో బియ్యం తరలింపు విషయంలో ఇటీవల ఏర్పడిన యిబ్బంది తర్వాత, తిరిగి 825 టన్నుల బియ్యం తీసుకు వెళ్ళే మొదటి ప్రత్యేక రైలు నిన్న రాత్రి కొచిన్ హార్బరుకు చేరుకుంది.

కేరళకు యీ నెలలో నష్టంచెయ్యడానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం అంగీకరించిన 40,000 టన్నుల బియ్యంలో భాగంగానే పై బియ్యం సంపబడ్డాయి.

ఇటీవల హైదరాబాదులో కేరళ, ఆంధ్ర ప్రభుత్వ ప్రతినిధుల మధ్య జరిగిన ఏర్పాటు మేరకు పై బియ్యం వరిరోజు ఒక్కొక్క ప్రత్యేక రైలులో కేరళకు సంపబడతాయి.

మిజో తిరుగుబాటు దారునిమృతి

షిల్లాంగ్, డిసెంబరు 20

మిజో కొండల్లోని బజల్ సబ్‌డివిజన్‌లో బాల్ పొయింపబడ్డ మిజో తిరుగుబాటు దారుల ముఠాను భారతసైన్య దళాలకిమధ్య గత ఆదివారం జరిగిన పోరులో ఒక మిజో తిరుగుబాటుదారు చనిపోయినట్లు నేడిక్కడ లభించిన అధికార సమాచారం ద్వారా తెలుస్తోంది.

మిజో తిరుగుబాటుదారులవద్ద బాటుగా పుంపి, ఆటోమేటిక్ ఆయుధాలతో అక్కడ గస్తీ దళంపై కాల్పులుజరిపింది. వెంటనే భద్రతాదళాలు తిరుగుబాటుదారులతో, మిజో తిరుగుబాటుదారుల ఒక తిరుగుబాటుదారు శవాన్ని విడిచిపెట్టి అక్కడినుండి పారిపోయారని ఆ సమాచారం తెలియజేస్తోంది. కాల్పులు 15 నిమిషాలుమాత్రమే జరిగాయి. భారత సైనికులు ఎవరూ చనిపోలేదు. పుర్‌మున్ గ్రామానికి యిద్దరు మిజో తిరుగుబాటుదారులు లొంగిపోయారు.

సెషన్ మాస్టర్ల ఆందోళన వాయిదా

రైల్వేమంత్రి హామీమేరకు

న్యూఢిల్లీ, డిసెంబరు 21

దేశ వ్యాప్తంగా అమలు జరపతలపెట్టిన నిరంతర సమ్మెమేరకు పనిపరతిని తాత్కాలికంగా వాయిదావేస్తూ అఖిలభారత స్టేషన్ మాస్టర్ల, అసిస్టెంటు స్టేషన్‌మాస్టర్ల సంఘం నిర్ణయించిందని సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. ఎస్. ఘోష్ నేడిక్కడ ప్రకటించారు.

సంఘ అధ్యక్షులు శ్రీ ఎ. వి. వాకోహ్ నాయకత్వాన రైల్వేమంత్రి పాటిల్ వద్దకు వెళ్ళిన ప్రతినిధివర్గానికి, మంత్రి యిచ్చిన హామీని పురస్కరించుకుని నిరంతర సమ్మెమేరకు పనిని వాయిదా వెయ్యడం జరిగిందని ఘోష్ ఆ ప్రకటనలో తెలియజేశారు.

సెషన్ మాస్టర్ల, అసిస్టెంటు స్టేషన్ మాస్టర్ల వేతనాలను పునర్నిర్ణయించాలనీ, ఉద్యోగాల గ్రేడ్లను పెంచాలనీ, ప్రమోషనను మరిన్ని అవకాశాలు కల్పించాలనీ అఖిలభారత స్టేషన్ మాస్టర్ల సంఘం కోరుతోంది.

జర్మనీలో రొడీషియా బ్యాంకు నోట్ల రహస్య ముద్రణ

ఫ్రాంక్‌ఫర్ట్, డిసెంబరు 20

కొత్తగా ముద్రించిన ఒకకోటి పౌండ్ల రొడీషియా బ్యాంకు నోట్లను నేడిక్కడ విచారాణాలయంలో జర్మన్ రహస్య పోలీసులు పట్టుకున్నారు. బహుశా భవిష్యత్తులో ఏర్పడనోయే రొడీషియా రిపబ్లిక్‌కోసం ఈ కొత్త నోట్లు ఉద్దేశించబడినట్లు తెలుస్తున్నది.

'కమ్యూనిస్టు అభ్యర్థుల్ని గెల్పించండి'

నందిగాము తాలూకా యువజన నాయకుని విజ్ఞప్తి

నందిగాము, డిసెంబరు 21

జగ్గయ్యపేట, నందిగాము నియోజకవర్గాలలో కమ్యూనిస్టు అభ్యర్థులనిజయానికై కృషి చేయవలసిందిగా యువజనులకు విజ్ఞప్తిచేస్తూ నందిగామా తాలూకా యువజన సంఘ అధ్యక్షులు శ్రీ నామినేని రామారావు నేడొక పత్రికా ప్రకటన చేశారు.

ఆ ప్రకటనలో ఈ క్రిందివిధంగా వుంది:

స్వాతంత్ర్యానంతరం అత్యంత గడ్డు పరిస్థితులు ఏర్పడిన నేటి నరలో నాల్గవసారి సార్వత్రిక ఎన్నికలు జరుగనున్నాయి. ప్రగతిశీల శక్తులు ఒకవైపు మతవాద, మితవాద శక్తులు మరోవైపు ఘీకరంగా తలపడుతున్న వి. ప్రభుత్వ లోపభూయిష్ట విధానాల కారణంగా ఆహార సమస్యపరిణతీవ్రమవుతూ వాల్సి ఆకలి చావులుసంభవించాయి. రోజురోజుకు నిరుద్యోగ సమస్య విషమరూపందాల్చి యువజనులను నిరాశా నిస్పృహలతో క్రుంగదీస్తున్నది. పైగా సామ్రాజ్యవాద శక్తుల దెబ్బలింపులు, ఒత్తిడులకు ప్రభుత్వం లొంగుబాటు చూపటంవల్ల దేశ ఆర్థిక పరిస్థితి దివాలాతీయటమేకాక రాజకీయ స్వాతంత్ర్యానికే భంగం వాటిల్లే ప్రమాదం ఏర్పడుతున్నది.

ఇట్టి నేటి క్లిష్టపరిస్థితులలో ప్రజాసమస్యల పరిష్కారానికి, సోషలిస్టు సమాజస్థాపనగల ఆశయాలను నిలబడే ప్రగతిశీల అభ్యర్థులను బలపరచటం యువజనుల విముక్త ధర్మం. నందిగాము తాలూకాలోని జగ్గయ్యపేట, నందిగాము నియోజకవర్గాలలో నిలబడుతున్న శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, శ్రీ పాటిబండ్ల కోదండరామయ్యల్ని గత 30 సంవత్సరాలుగా ప్రజాసేవచేస్తూ ప్రజాసమస్యలకు పాత్రులయిన వ్యక్తులు, విశాఖ ఉక్కుఫ్యాక్టరీ ఆందోళన సందర్భంగా ఆంధ్ర ప్రభుత్వం, కేంద్రప్రభుత్వం కలసి ఆంధ్రజాతికి చేసిన మహాద్రోహానికి నిరసనగా శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ప్రతిపక్ష నాయకులుగా ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రభుత్వయంత్రాంగంలో పేరుకుపోయిన కుళ్ళును, అవినీతిని శాసనసభ వేదిక నుండి తూర్చి బట్టిన శ్రీ పిల్లలమర్రిని, అదేవిధంగా శ్రీ కోదండరామయ్యగారిని యువజనులంతా అన్నివిధాల బలపరచవలసిందిగా రాబోయే రెండు నెలలు తమశక్త్యానుసారం వారి పని విజయానికి కృషిచేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

తాత్కాలిక ఉద్యోగాలను ఖాయం చెయ్యటానికి కేరళ విద్యుచ్ఛక్తి బోర్డు నిర్ణయం

ఎర్నాకుళం, డిసెంబరు 21

1966 అక్టోబరు 1 వ తేదీనాటికి సర్వీసులోవున్న తాత్కాలిక ఉద్యోగులనందరిని ఖాయం చెయ్యటానికి కేరళ రాష్ట్రి విద్యుచ్ఛక్తి బోర్డు ఆమోదించింది.

గత సోమవారంనాడు తిరువనంతపురంలో జరిగిన విద్యుచ్ఛక్తి బోర్డు సమావేశంలో పై నిర్ణయాన్ని గైకొన్నారు. ప్రభుత్వ విద్యుచ్ఛక్తి బోర్డును, బోర్డు తాత్కాలిక ఉద్యోగుల అసోసియేషన్‌కు ఈ విషయమై ఒక సంవత్సరంనుండి వివాదం జరుగుతున్నది.

8 మాసాలనుండి 3 సంవత్సరాలవరకు పూర్తి సర్వీసు కలిగిన తాత్కాలిక ఉద్యోగులు విధిత తరగతులలో వెయ్యమంకికి పైగా వున్నారని విద్యుచ్ఛక్తి బోర్డువారు తెలియజేస్తున్నారు.

సింహళంనుండి వస్తున్న అక్రమవలసల నిరోధం

మద్రాసు, డిసెంబరు 21

1966 అక్టోబరునుండి సింహళంనుండి అక్రమంగా మద్రాసుకు వలసవస్తున్నవారిని ప్రత్యేక పోలీసుశాఖవారు నిరోధిస్తున్నారు.

అక్రమ వలసలను ప్రోత్సహించే ఏజెంటులు 9 మందిని గతనెలలో పోలీసులు అరెస్టు చేశారు. సింహళం నుండి 107 మంది అక్రమంగా వలస వచ్చారని సింహళ ప్రభుత్వానికి నివేదించ బడినది. 10 మంది పశారులను, వలస వచ్చిన వారిని గురించి కష్టడీలోనికి తీసుకున్నారు.

జనకాంగ్రెస్ నాయకులపై క్రమశిక్షణా చర్య

మధ్యప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గంచే

భోపాల్, డిసెంబరు 21

ఇటీవల మధ్యప్రదేశ్‌లో కాంగ్రెసునుండి వైదొలగి, జన కాంగ్రెసు నెలకొల్పి నందుకు నాయకత్వస్థానాలలో వున్నవారుసహా కాంగ్రెస్ సభ్యులను మధ్యప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం ఆరు సంవత్సరాలపాటుకాంగ్రెస్ నుండి నేడు బహిష్కరించింది. వారిలో జన కాంగ్రెసుఅధ్యక్షులు సుహాంగ్‌లక్ష్మీనారాయణ దాసుహాజరయ్యారు. సుహాంగ్ తనపార్లమెంటు సభ్యత్వానికి రాజీనామా చేయాలని కూడా కాంగ్రెసు కార్యవర్గం కోరింది.

జనకాంగ్రెసులో చేరిన మరో తొమ్మిదిమంది సభ్యులు కూడా క్రమశిక్షణ చర్యలు తీసుకోవలసిందిగా ఎ. ఐ. సి. సి కి పిర్యాదు చేసింది. వారిలో ఒకర్నుకూడా ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శిగా పని చేసిన తులసీదాస్ జైన్. మధ్య ప్రదేశ్ కాంగ్రెసు మాజీ కార్యదర్శి డి శ్రీ లాల్ రావు కూడా మధ్య ప్రదేశ్ జన

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి ఎన్నికల కార్యాలయం

విజయవాడ విశాలాంధ్ర బిల్డింగ్సులో ప్రారంభం

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి ఎన్నికల కార్యాలయం విశాలాంధ్ర బిల్డింగ్స్‌లో ఏర్పాటు చేయబడింది.

ఎన్నికల కార్యాలయంతో ఉత్తర ప్రత్యుత్తరాలుజరుపగోరేవారు "ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి ఎన్నికల కార్యాలయం, విశాలాంధ్ర బిల్డింగ్స్, విజయవాడ - 4." అనే అడ్రస్‌కు వ్రాయాలి.

ఇట్లు,

విజయవాడ 22 - 12 - 66

నీలం. రాజశేఖరరెడ్డి,
కార్యదర్శి

వియత్నాంలో అమెరికా మారణహోమం

(1వ పేజీ తరువాయి)

లతో కూడిన సాక్ష్యాన్ని అంతర్జాతీయ కంట్రోలు కమిషన్‌కు నేను ఉత్తర వియత్నాం పంపిందని ఉత్తర వియత్నాం వార్తా సంస్థ ప్రకటించింది.

హోచిమోనిహ దుమేనియా, చైనా దౌత్య కార్యాలయాల ఆవరణలో పడిన మిస్సైల్ శకలాల ఫోటోలను పంపించారు.

హోచిమోనిని నివాస భవనాలపై జరిపిన అమెరికా విమాన దాడులను చూస్తున్న ఆ ఫోటోలు నిరాకరించడానికి వీలులేని సాక్ష్యమని అవార్తాసంస్థ ప్రకటన తెలిపింది.

అమెరికా విమానాల దాడి

ఉత్తర వియత్నాం తీరానికి చేరువలో నున్న అమెరికా నౌకాదళంపై దాడి చేయడానికి రెండు గుర్తు తెలియని విమానాలు వచ్చాయని, వాటిని తమ జెట్ విమానాలు ఎదుర్కొన్నాయని నేటిరాత్రి యిక్కడ అమెరికా వర్గాలవారు ప్రకటించారు.

ఆ విమానాలు ఉత్తర వియత్నాం తీరంనుంచి వచ్చాయని, అవి తమవాటి అదృశ్యమయ్యాయని పేర్కొన్నారు.

వియత్నాం సమస్యపట్ల గోల్డ్‌బర్గ్ ప్రకటన

బనారస్, డిసెంబరు 21

వియత్నాం సమస్య పరిష్కార సాధనలో ఐక్యరాజ్యసమితి అత్యంత అనుకూల పాత్ర వహించాలని నేడిక్కడ బనారస్ ప్రతినిధి వర నాయకులు ఆర్థర్ గోల్డ్‌బర్గ్ విజ్ఞప్తి చేశారు. వియత్నాం సమస్య పరిష్కార సాధనకు అనుకూల వాతావరణాన్ని అనవసరం దమలేదని కొన్ని ప్రభుత్వాలపై నిందలు వేస్తూ అమెరికా వైఖరిని సమర్థించారు.

బి. హెచ్. యు. 21 వ సర్వ సభ్య సమావేశ సందర్భంగా ఆయన ఈ ప్రకటన చేస్తూ, వియత్నాంలో ఎడతెగని వైరుధ్యాలను ఉభయపక్షాలు విరమించుకొనడానికి, గౌరవప్రద పరిష్కారానికి దారితీసే చర్చలుజరపడానికి అనుకూల వాతావరణాన్ని బనారస్ ప్రధానకార్యదర్శి ఉథాంట్ ఏర్పరుస్తారని అమెరికా ఆశిస్తున్నదని తెలిపారు.

వియత్నాంలో శాంతియుత పరిష్కారానికి వియత్నాంయుద్ధంలో భాగస్వాములైన వారందరూ వారిశక్తికొలది ప్రయత్నించాలని బనారస్ సర్వసభ్య సమావేశ అధ్యక్షులు అబ్దుల్ రహ్మాన్ పాషా (అఫ్గనిస్తాన్) విజ్ఞప్తి చేశారు.

చైనా ప్రాతినిధ్య సమస్యపై గోల్డు బర్గ్ ప్రసంగిస్తూ ప్రధాని భూభాగమైన చైనాను ఒంటరి చేయడం తమ ఉద్దేశంకాదని, కొన్ని ప్రధాన సమస్యలపై పెకింగ్ వైఖరిని అడగవలసిందిగా బనారస్‌ను కోరామని తెలిపారు.

వియత్నాం సమస్యపై ఉథాంట్‌కు స్వేచ్ఛ ఇవ్వాలని రస్క్ ప్రకటన

వాషింగ్టన్, డిసెంబరు 21

వియత్నాం శాంతిచర్చల విషయమై బనారస్ ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌కు పూర్తి స్వేచ్ఛనివ్వడానికి అమెరికా వాంఛిస్తున్నదని నేడిక్కడ అమెరికా విదేశాంగ శాఖ కార్యదర్శి డీన్ రస్క్ ప్రకటించారు.

ఈ ప్రకటనను ఆయన పత్రికాగోష్ఠిలో వెలువరించారు.

వియత్నాం పోరాట విషయంలో శాంతియుత పరిష్కారం అసాధ్యమనడం ఈ సంవత్సరాలలో చాలా సార్లు పెద్ద అపజయమని ఆయన పేర్కొన్నారు.

షరతులు లేకుండా చర్చలు జరపడానికి అమెరికా సిద్ధమేనని తన పాతపాట పాడాడు.

ఒకవైపున వియత్నాంను ధ్వంసం చేయడానికి బాంబు దాడులను జరుపుతూ, వియత్నాంను వినాశనం చేయడం తమ విధానంకాదని ప్రపంచ ప్రధానులను మోసపుచ్చే ప్రకటనను రస్క్ చేశారు.

టీపుల్సు డైలీ ప్రకటన

హాంకాంగ్, డిసెంబరు 21

ఇటీవల హనోయ్‌పై అమెరికా బాంబు దాడులు జరిపి వియత్నాం యుద్ధవిరమణకు సహాయ పడవలసిందిగా బనారస్ కార్యదర్శికి విజ్ఞప్తి చేయడం వియత్నాం ప్రజలను దగా చేయడమేనని పెకింగ్ టీపుల్సు డైలీ తన సంపాదకీయంలో రాసిందని నేడు పెకింగ్ రేడియో ప్రసారం చేసింది.

వియత్నాం ప్రజలను కొద్ది బాంబులతో భయభ్రాంతులను చేయగలనని అమెరికా తలంచిందని అయితే విప్లవాత్మక వియత్నాం ప్రజలు దేనికీ భీతిచెందరనీ టీపుల్సు డైలీ తన సంపాదకీయంలో పేర్కొన్నది.

అమెరికా శాంతి చర్చలలో సోవ

"కార్మికుల అన్యోన్యతను ప్రాంతీయ భాషావిభేదాలు కలుషితం చేయరాదు"

కొత్తగూడెం ధర్మల్ ప్రాజెక్టు పనివారికి ఎ. ఐ. టి. యు. సి. ఐ. యన్. టి. యు. సి. నాయకుల సంయుక్త విజ్ఞప్తి

కొత్తగూడెం, డిసెంబరు 20

కొత్తగూడెం ధర్మల్ విద్యుత్ శక్తి ప్రాజెక్టులో పనిచేసే కార్మికులు ప్రాంతీయ భాషా విభేదాలను తావివ్వకుండా తామంతా ఒకే దేశానికి చెందిన వారమనే భావంతో సమరసంగా మెలగాలని ఎ. ఐ. టి. యు. సి. యూనియన్ నాయకులు శ్రీ రాజబహదూర్ గౌడ్, శ్రీ యం. కొమరయ్య, ఐ. యన్. టి. యు. సి. యూనియన్ నాయకులు శ్రీ నారాయణరెడ్డి, శ్రీ రాఘవులు సంయుక్తంగా కార్మికులకు విజ్ఞప్తి చేశారు.

కొత్తగూడెం ధర్మల్ విద్యుత్ శక్తి ప్రాజెక్టులోని కార్మికులలో తెలుగు 6.9 తేదీ సమస్త ప్రాంతీయ భాషావిభేదాల రేకెత్తి కొన్నిచోట్ల ఇరిగాయి. పని నిర్విఘ్నమయింది.

దానిపై పాల్వంచలో ప్రాజెక్టు ఇంజనీరు ఆఫీసులో కొత్తగూడెం ధర్మల్ స్టేషన్ వర్కర్సు యూనియన్ (ఎ ఐ.టి.యు.సి) ప్రతినిధులూ, ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ వర్కర్స్ యూనియన్ (ఐ.యన్.టి.యు.సి.) కె. టి.యస్. శాఖ ప్రతినిధులూ, ప్రాజెక్టులో పనిచేస్తున్న కన్‌స్ట్రక్షన్ కంపెనీల ప్రతినిధులూ సమావేశమై పరిస్థితిని చర్చించారు.

కార్మికులమధ్య సహృదయ సంబంధాలు నెలకొల్పాలనీ, 10వ తేదీ నుండి ప్రాజెక్టుపని పునః ప్రారంభించాలనీ అందరూ అంగీకరించారు.

ఈ ఒప్పందం ప్రకారంపై రెండు యూనియన్‌ల నాయకులు సంయుక్తంగా కార్మికులకు కింది విజ్ఞప్తి చేశారు. కె. టి. యస్. వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీ రాజబహదూర్ గౌడు, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. కొమరయ్య, ఐ. యన్. టి. యు. సి. యూనియన్ అధ్యక్షులు శ్రీ నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీ రాఘవులు ఈ విజ్ఞప్తిపై సంతకం చేశారు.

విజ్ఞప్తి పూర్తిపాఠం :

"కొత్తగూడెం ధర్మల్ ప్రాజెక్టుకార్మికుల అన్యోన్యతగాను, ఒకరిపట్ల ఒకరు సోదర భావంతోనూ మెలగాలని కె. టి. యస్. వర్కర్స్ యూనియన్ (ఎ ఐ టి యు సి) ప్రదేశ్ ఎలక్ట్రిసిటీ వర్కర్ల యూనియన్ కె. టి. సి. శాఖ (ఐ. యన్. టి. యు. సి.) నాయకులమైన మేము విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ ప్రాజెక్టులను "ఆధునిక భారతదేశ దేవాలయాల" ని శిల్పులు జవహర్‌లాల్ నెహ్రూ వర్ణించారు. మన మాతృభూమిలోని వివిధ ప్రాంతాలకు చెందిన కార్మికులంతా తమ శ్రమపరిశ్రమైన ఈ నిర్మాణాలను చూచి గర్వించాలి.

మన పరస్పర సోదర సంబంధాలు సంకుచితమైన ప్రాంతీయ భాషా విభేదాలతో కలుషితం కారాదు, ప్రతి ఒక్కరు ఇతరుల భావాలను గౌరవించాలి. వారి మనస్సును నొప్పించే మాటలను, చేతలను విడవాలి.

పరస్పర సహృద్భావ సంబంధాలు కొనసాగించవలసిందిగా కార్మికులందరికీ మేము విజ్ఞప్తి చేస్తున్నాము.

జాండ్రపేటలో చేనేత వారి ఇండ్లపన్నులు రద్దు చేయాలి

పంచాయతీబోర్డువారి విజ్ఞప్తి

జాండ్రపేట, డిసెంబరు 21

చేనేత పరిశ్రమ చాల దురవస్థలలోనైవున్నందున, 1965 - 66 సం త్సరానికి చేనేత వారిపై యిండ్లపన్నులను రద్దు చేసటానికి ప్రభుత్వం వారి అనుమతిని కోరుతూ గుంటూరుజిల్లా జాండ్రపేట పంచాయతీ బోర్డువారు తీర్మానించారు. సమావేశానికి సర్పంచ్ శ్రీ గౌరాబత్తిని వెంకటేశ్వర్లుగారు అధ్యక్షత వహించారు.

ఇటువంటి తీర్మానాన్ని ఏకగ్రీవంగా చేసినందులకు పంచాయతీ వారిని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టులూ, చేనేత సంఘమువారు అభినందించారు.

తీర ప్రాంత జిల్లాలో రైస్ మిల్లర్లపై లెవీ రేట్లు తగ్గింపు

రాజమండ్రి, డిసెంబరు 21

తూర్పుగోదావరిజిల్లాలోని రైస్ మిల్లర్ల నుండి వచ్చిన విజ్ఞాపనలపై ఖరీదైన ధాన్యాల వాణిజ్య కార్పొరేషన్ తూర్పుగోదావరిజిల్లాలో 50 శాతం, విశాఖజిల్లాలో 25 శాతం, శ్రీ పొట్టి శ్రీరాములు జిల్లాలో 40 శాతం లెవీలను బియ్యం మిల్లరపై విధించి నిర్ణయించిందని సివిల్ సప్లయిస్ కమిషనర్ శ్రీ. జె. వి. ఎల్. గ్రిఫ్ 18 వ తేదీన పత్రికా విలేకరుల సమావేశంలో తెలియచేశారు. లోగడ తాను చెప్పినట్లు 75, 25, 60 శాతం పురోవేసి, మిగతా శాతం బియ్యం అయా జిల్లాలలో జిల్లా కలెక్టరు సంప్రదించి నిర్ణయిస్తున్నారు. ఈ కొత్తనిర్ణయం చేసే బాధ్యత కలెక్టర్లదేనని కూడా శ్రీ గ్రిఫ్ తెలియచేశారు.

రాజమండ్రి ప్రజలకు లోగడ ఎన్నడూ ఎరుగని బంగారు తీగలు, పరమ నాసిరకాల బియ్యం ఎలా సప్లయి చేస్తున్నారని అడుగుతూ ఆత్మస్థైర్యం విశాఖ ప్రాంతానికి, తదితరరాష్ట్రాల ఇతర ప్రాంతాలకు సప్లయి చేయబడుతున్నాయని డిప్యూటీ కమిషనర్ శ్రీ గోపాల కృష్ణన్ తెలియచేశారు.

తూర్పుగోదావరిజిల్లాలో నంచిన అక్కడి రాజమండ్రి ప్రజలకే సరఫరాచేయడం లేదనేదానికి అయిన సంతృప్తికరంగా సమాధానం ఇవ్వలేదు. రాజమండ్రిలో నాసిరకం బియ్యం తినలేక ప్రజలు పడేబాధలను అధికారులు స్థానిక కమ్యూనిస్టుపార్టీ తెలియచేసిన విషయం విశాలాంధ్ర వారాలలో వివరిస్తాము. (వి. వి.)

స్కూళ్ళు, షాపుల నిర్మాణానికి రు. 5½ లక్షలు

కర్నూల్ మున్సిపల్ బడ్జెట్ విశేషాలు

కర్నూలు, డిసెంబరు 17

1967-68 కర్నూలు మున్సిపల్ బడ్జెట్‌లో పాఠశాలలు, షాపులు తదితర భవనాల నిర్మాణానికి 5 లక్షల 45 వేల రూపాయలు కేటాయించారు.

మున్సిపల్ కౌన్సిల్ ఆమోదించిన బడ్జెట్‌ను బట్టి 1966 - 67 సం॥ మున్సిపాలిటీ ఆదాయం రు 30,43,750, వ్యయం రు. 27,14,290 లు.

గత సంవత్సరం ఆదాయ వ్యయాలు వరుసగా రు 23,02 255లు, రు.25,17,290లు. వాటిలో కూలింపా పున్న సన్నులో 80 శాతమూ, తగ్గేపన్నులలో 90 శాతమూ వసూలు అవుతుందనే అంచనాతో ఈ బడ్జెట్ తయారుచేయబడింది.

1967-68 బడ్జెట్‌ను 1966-67 రివైజ్డ్ బడ్జెట్‌ను నవంబరు 21 న ఆమోదించారు.

వచ్చే ఏడిబడ్జెట్‌లో రోడ్లు మొదలగు వాటికి 1 లక్ష, కొత్తప్రాంతాలలో పైపులు వేయడానికి రు. 75000 లు, స్వీపర్ల గృహనిర్మాణానికి రు. 42,000 కేటాయించారు.

షాపుల మొదలగునవి నిర్మాణంకోసం ప్రభుత్వమందు రు. 3,95,000 లు రుణం తీసుకోవడానికి మున్సిపాలిటీ నిర్ణయించింది.

ఆంధ్ర జిల్లా సరిహద్దు బస్ రూట్లు జాతీయకరణ

తక్షణావసరమని కమ్యూనిస్టు నాయకుని ప్రకటన

సాలూరు, డిసెంబరు 19

శ్రీకాకుళంజిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ నక్కిరాల సత్యనారాయణ క్రింది ప్రకటన చేస్తున్నారు:

ఆంధ్ర - ఒరిస్సా రాష్ట్రాల సరిహద్దులలోని సమీప శ్రీకాకుళం జిల్లాలోని గల 100 కిలోమీటర్లలోపు బస్ రూట్లు వెంటనే జాతీయం చేయాలి. ఇదే ప్రాంతంలో బ్రిటిష్ ప్రభుత్వంనాటి రోడ్లు యీనాటికీ బాగు చేయించనివీ స్వాతంత్ర్యా నంతరం వేయించినా, కంట్రాక్టర్ల స్వలాభకీర్త్యా ప్రజలకు ఉపయోగపడకుండా ఉన్న రహదార్లను వెంటనేపునర్నిర్మాణంచేయవలసిన అవసరం ఎంతైనా వుంది. ఈ బస్ వ్యాపారంతో నష్టములను దక్కించుకొన్న వారితో యీ ప్రాంతం నిండియుంది.

మోటారు కార్మికులనూ, ప్రయాణీకులకుగాని ఉపయోగపడని యీవ్యాపారం జనరల్ ఎన్నికల సమయంలో రాజకీయ ప్రతిపక్షాలను మాత్రం బాగా ఓడించడంలో ప్రభుత్వానికి ఉపయోగపడుతుంది.

ఉభయ రాష్ట్రాలకు చెందిన పరంపురం శ్రీ కాశీబుగ్గ; రాయపురా - గుణపురం, నారాయణ పట్నం-కర్నూజీ, శింగుపురం; బ్రతిలి ఆదుబాలవలన, మొదలైన అనేక ప్రాంతాల బస్ యజమానులకు ప్రజలు తృణప్రాయం. వారికి ప్రభుత్వ ఉద్యోగులు భృత్యులుగా పని చేస్తారు. బస్‌లు సరిలేనిన పనితో ఉపవాసంగానే. సీటింగ్ పద్ధతిగాపోలేక బాధ్యతగల అధికారుల ప్రమేయం లేకుండా ఓవర్‌లోడ్ జరుగుతుంది. బ్రేకింగ్ సిస్టా అంటే. ప్రయాణీకులకు బ్రాంచులలో సదుపాయాలు మృగ్యం. లగేజీలు విపరీతంగా ఉంటాయి. మరికొన్ని బస్‌లు ఆగి ఎక్కడ ఆగిపోతాయో, ఎంత వరకూ వెళ్లగలవో చెప్పలేము.

విజయనగం - నరసంగపురం ఒరిస్సా ప్రభుత్వం వారి బస్‌లు నడుస్తున్నాయి. ఈ రహదారిలో తుగ్లక్ పరిపాలన శాసనం తెచ్చుకోవాలి. ఈ బస్ యజమాని ప్రయాణీకులను సరిపడని విధానాలు అయినందున వారికు తప్ప గత్యంతరం లేదు.

ఇంకా అనేక విధాల బాధలు పడుతున్న లక్షలాది ప్రయాణీకుల బాధలు గుర్తించి, దర్యాప్తుజరిపించి రాష్ట్ర సరిహద్దు ప్రాంతీయ 100 కి॥మీ॥ లోపు రహదార్లు పునర్నిర్మాణంతో బాటు, బస్ రూట్లు జాతీయం చేయాలనిన్నీ, విజయనగరంనుండి రాయపురా వరకూ డీజిలు రైలువేసే ప్రయత్నం కేంద్రంవారితో రాష్ట్ర ప్రభుత్వం సంప్రదించాలని ప్రజలు కోరుతున్నారు.

ఆంధ్ర-ఒరిస్సా ఎస్. జి. వో. ల నిర్ణయం

బరిసెబలిగాం, డిసెంబరు 20

జనవరి 5 వ తేదీన పని నిలుపుదల చేయాలని ఒరిస్సా యస్.జీవోలు సంఘం నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

తమ వేతనాలను పునర్నిర్ణయించి ప్రస్తుతం అమలులో వున్న వేతనాల స్కేళ్ళలోని అవకతవకలను తొలగించాలనీ, కనుగుణ్యాన్ని జీవన వ్యయమానికను గుణంగా పెంచాలనీ, ఇవి జరిగేలోగా కేంద్ర ప్రభుత్వం తమ ఉద్యోగులకిస్తున్న మేరకు తమకు కనుగుణత్వం ఇవ్వాలనీ, గృహనవతి వైద్య సహాయం తదితర సౌకర్యాలు కలుగజేయాలనీ, యస్. జి. వోలపై కక్ష సారింపు ధోరణి మానుకోవాలనీ యస్. జి. వోలు కోరుతున్నారు.

శ్రీ నిమ్మకాయల అప్పలసామి మృతి

రాజమండ్రి, డిసెంబరు 21

కొలది కాలంగా క్షయవ్యాధితో బాధపడి, తత్ఫలితంగా రాజమండ్రి ఆశోకనగర్‌లో నిమ్మకాయల అప్పలస్వామి (50 సం॥లు) 18 వ తేదీ రాత్రి మరణించారు.

శ్రీఅప్పలస్వామి రాజమండ్రి కమ్యూనిస్టు పార్టీకి అండదండగా అనేక రకాల సహకారాలు చేశారు. శ్రీ ప్రకాశ బాబారి ప్రభృతులు రహస్యంగా వుండగా ఎనలేని సేవ చేశారు. మునిసిపల్ వర్కర్సు యూనియన్ నిర్మాణంలో ఎంతో కృషి చేశారు.

నేటి ఉదయం ఆశోకనగర్ మునిసిపల్ కార్మికులు, కమ్యూనిస్టుపార్టీసభ్యులు అయిన అంత్యక్రియలలో పాల్గొన్నారు.

మునిసిపల్ వర్కర్సు యూనియన్ కమిటీ సంతాప తీర్మానాన్ని ఆమోదించింది.

(వి. వి)

కమ్యూనిస్టు పార్టీకి కప్పజీపుల కానుకలు

పాలకొల్లు, డిసెంబరు 21

పాలకొల్లు తాలూకా పోడుగోను గ్రామంలో 24 గురు పురుషులు, 12 మంది స్త్రీలు మొత్తం 36 మంది తాలూకా కమ్యూనిస్టు పార్టీ కమిటీ సభ్యులు శ్రీ అనుల లింగయ్య, శ్రీ అప్పల సీతారాములు నాయకత్వాన శ్రీ అందె వెంకయ్యకు చెందిన 2 ఎకరముల పరిపోలాన్ని కోసి తత్ఫలితంగా వచ్చిన రూపాయలు 60 లను కమ్యూనిస్టుపార్టీ నిధికి సమర్పించారు. ఈ పరిశోధలో పాల్గొనినవారంతా పార్టీ సభ్యులు. వారు జాతిపనులు, ఎర్రజెండాలతో శ్రీ అనుపాల లింగయ్య ఇంటివద్దనుండి నినాదాలతో వూరేగింపుగా వెళ్ళారు. శ్రీ లింగయ్య భార్య శ్రీమతి లక్ష్మమ్మకూడా కోనసీమలో ఒకరు

పౌరసరఫరాల కమ్యూనిస్టువార్షిక సమావేశం

వాడి, డిసెంబరు 21

నెలూరుజిల్లా పౌరసరఫరాల కమ్యూనిస్టు కమిటీ సమావేశం తాలూకా కమ్యూనిస్టు పార్టీ కార్యాలయములో శ్రీ కోపూరి ప్రకాశం అధ్యక్షతన 17 వ తేదీన జరిగినది. పార్టీ సభ్యులు సానుభూతి పరులు 40 మంది హాజరైనారు. సమావేశమును శ్రీ ముల్లానజీర్ మొహమ్మద్ అధ్యక్షత వహించారు. జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ యస్. కాశిరెడ్డి రావున్న ఎన్నికల ప్రాముఖ్యమును గురించి వివరించారు. శ్రీ కె. గురుస్వామిరెడ్డినెల్లూరు జిల్లాలో పార్టీ పోటీచేయ నున్నారు. వారి బలాబలాలు వివరించారు. తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ యస్. వీరాస్వామిరెడ్డి పౌరసరఫరాలకు ఎన్నికల కార్యక్రమమును గురించి వివరించుచూ పిల్లాలవారీగా జనసంఘాలకు సమావేశములు జరుపనెంచిన సంగతిని తెలిపారు. ఆదివారము డిసెంబరు 27 వ తేదీ రాత్రికి వాడి కమ్యూనిస్టువ్యాప్త జనరలుబాడీ సమావేశాన్ని వాడిలో జరుపుటకు తీర్మానించారు.

ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ రేపల్లె బ్రాంచి కమిటీ ఎన్నిక

రేపల్లె, డిసెంబరు 21

ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ రేపల్లె బ్రాంచి కార్యదర్శి శ్రీజె సుధాకరరావు సదుకమిటీ మొన్న జనరల్ బాడీ మీటింగు జరిగింది. శ్రీ షేక్ బాబావలి కన్వీనర్‌గా, శ్రీ ఎస్. నాగేశ్వరరావు కన్వీనర్‌గా, శ్రీ ఎ. వి. సుబ్బయ్య కోశాధికారిగా, శ్రీ ఎం. బాపన్న నారాయణ ఆర్గనైజర్‌గా మరొక 11 మంది సభ్యులుగా సూపరు కమిటీని ఎన్నుకొన్నారు

విద్యాశాఖ డైరెక్టరు వద్దకు ఉపాధ్యాయ నాయకుల రాయబారం :

వివిధ సమస్యలపై చర్చలు

కడప, డిసెంబరు 20

ఆంధ్ర ప్రదేశ్ విద్యాశాఖ డైరెక్టరు కడపజిల్లాకూ వచ్చిటిచిన సందర్భములో మొన్న రహదారి బంగాళా, శ్రీ విజయ రామరాజు ఎం. ఎల్. సి. టీచర్సు గిల్డు అధ్యక్షులు శ్రీ యల్. ఎరికలరెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీ కొండురెడ్డి కార్యదర్శి శ్రీ వి. రమణారెడ్డి సహాయ కార్యదర్శులు శ్రీయుతులు జి. వెంకటనరసయ్య శ్రీ పి. కృష్ణమూర్తి గిల్డు విద్యా మహాసభల ఆస్థాన సంఘాధ్యక్షులు శ్రీ పి. యస్. రామానుజ కార్యదర్శి శ్రీ వి. గంగాధరరావులు కలసి ఉపాధ్యాయులకు చెందిన వివిధ విషయాలపై చర్చలు జరిపారు.

ముఖ్యముగా ప్రవేటు పాఠశాలలలో సెకండరీ క్యాజువల్ సెలవు అనుమతించుటకు లేదని తెలియజేయగా అనుమతి జరుపుటకు పుత్తడపుడు జారీ చేస్తామని డైరెక్టర్ తెలిపారు. మైనారిటీ రాష్ట్రములో తరిపిన వాంచిన న్యాయాన ఉపాధ్యాయులను నిర్దేశించి పాటిగిస్తామని తెలిపారు. ప్రస్తుతము సెస్సు ఆధ్యాపకులు కిట్టుచున్న జిల్లాలకు సెస్సును ఇతర పాఠ్యాధ్యాపకులకు కన్సర్తింపజేయాలని కోరగా దానిని పరిశీలించి తెలుపుతామన్నారు. సెలక్షన్ గ్రేడును అన్ని మేనేజిమెంట్ ఉపాధ్యాయులకు అన్వర్తింపజేయుట సబబనీ, బదిలీ దినములు 200 లకు తగ్గించి దినమునకు 5 గంటలు పనిచేయు పద్ధతిని ఏర్పాటుచేయడం అవసరమనీ తాను భావిస్తున్నట్లు తెలిపారు. జిల్లా సరిషన్‌లో ఉపాధ్యాయుల తామే బదిలీ కోరిన సందర్భములో ప్రయాణ భత్యం మంగాలు చేయు ఏర్పాటు చేస్తామన్నారు

కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యములోనిచ్చు లైబ్రరీ పుస్తకములు, సైన్సు పరికరములు హెడ్మాస్టర్ సర్కులరీ వాకబులలకే సరఫరా చేయుచున్నారు అట్లుగాక అన్ని పాఠశాలలకు సరఫరా చేయు ఏర్పాటు చేస్తామన్నారు.

ఈ విధముగా 17 అంశములపై చర్చలు జరిగినవి. సాధ్యమైనంతవరకు ఉపాధ్యాయులకు కాయకష్టాల సమాయిలెనని డైరెక్టరు హామీఇచ్చారు.

తాడేపల్లి సమితి ఉపాధ్యాయపరిషత్

తాడేపల్లి, డిసెంబరు 20

"కేంద్రప్రభుత్వం నియమించిన 'కొఠారి' కమిషన్ నివేదిక వెలువడింది. ఆ కమిటీ చేసిన న్యాయమైన సూచనలవల్ల ఉపాధ్యాయులలో పొందగింపని ఆరిపోయిన ఆశాజ్యోతి తిరిగి వెలిగింది. ప్రభుత్వం ఒక కమిటీని నియమించినపుడు దాని సూచనలను ఆమోదించడం ఒక సాంప్రదాయంగా వుంటుంది. కాని ఉపాధ్యాయుల దురదృష్టమేమో ఈ కమిషన్ సూచనలపై తర్జన భర్జనలు, దానిని అమలు పరచుటకు ఆటంకాలు ప్రకటించడం జరుగుచున్నది. కేంద్ర ప్రభుత్వం కమిషన్‌ను నియమిస్తే, దాని సూచనలు అమలు పరచడం రాష్ట్ర ప్రభుత్వాలు కావడము వల్ల అసమానాలను, వ్యాఖ్యానాలకు అస్పదము యేర్పడుతుంది. కమిషన్ సిఫారసుల మేరకు ఉద్యోగులకు జీతాలు యివ్వడం రాష్ట్రాలకు కష్టసాధ్యమని, దీనికి కేంద్రమే భరించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సెలవిచ్చారు. మరి యీ కమిషన్‌ను నియమించడమూ ఏం ప్రయోజన నిమిత్తము? ఎంతకు లక్షలాది రూపాయల కమిషన్‌కు వెచ్చించారు?" అనంతపురం జిల్లా ఉపాధ్యాయ పరిషత్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. ఆంజనేయులు గారు తాడేపల్లి సమితి ఉపాధ్యాయ పరిషత్ సమావేశములో ప్రశ్నించారు.

తాడేపల్లి సమితి ఉపాధ్యాయ పరిషత్ సమావేశం శ్రీ బి. భాస్కరరాజు అధ్యక్షతను జరిగింది.

కేంద్ర ప్రభుత్వము నియమించిన కొఠారి కమిషన్ సిఫారసులను రాష్ట్ర ప్రభుత్వంచే అమలు జరిపింపవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వవహించి ఉపాధ్యాయవర్గానికి న్యాయం చేయాలి లేదా శ్రీ బాగ్లాగారు సూచించిన మేరకు ఏర్పాటులను కేంద్ర ప్రభుత్వమే స్వీకరించాలి. అని శ్రీ ఆంజనేయులు కోరారు.

జీవితావసర వస్తువుల ధరలు దినదినానికి పెరుగుచుచే జీవన్మరణమానాని కనుగుణ్యంగా వేతనాలు సవరించాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాలు ముక్తకంఠముతో ప్రభుత్వానికి తెలియచేస్తున్నాయి. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరివల్ల మన న్యాయమైన కోర్కెలను సాధించుకొనుటకు కార్యోన్ముఖులు కావలసి వచ్చినదనే విషయం ఆశ్చర్యం కల్గించింది. మనం మన్ముందు తీసుకోవలసిన దశలవారీ కార్యక్రమములో 6 వ తేదీ జరిగిన ప్రదర్శనము ఒక భాగమే, ఈ తర్వాత అనంతరము మరా పరిణామం చేయాలని పరిషత్ లో పోరాటం తీవ్రతరమే అవుతుందని తెలిపారు. డిసెంబరు 21 వ తేదీన జరుగబోవు ప్రదర్శన కార్యక్రమానంతర మే కోర్కెలు సఫలీకృతము కాకపోయినచో జనవరి 5 వ తేదీన 'పని నిలుపుదల' కార్యక్రమము చేపట్టవచ్చును. అన్నటికి ప్రభుత్వము సిబ్బందికి న్యాయసమ్మతమైన కోర్కెలను నెరవేర్చని పక్షములో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సరిసమాన సిబ్బందికి ఇంకా కఠినతరవర్తనలు అవలంబింపవలసి వస్తుంది అన్నారు. శ్రీ ఆంజనేయులు.

అధ్యక్షులు శ్రీ బి. భాస్కరరాజు మాట్లాడుతూ ఉద్యోగుల కష్టనష్టాలను వివరించి ప్రభుత్వ మిచ్చు జీత భత్యములు రోజు రోజుకు పెరిగే ధరల కనుగుణ్యంగాలేవని అందువల్ల ప్రభుత్వం తక్షణం ఉద్యోగుల కోర్కెలను మన్నించాలని లేనియెడల ఉద్యమం తీవ్రంగా ప్రారంభింపవలసియుండునన్నారు.

సమితి ఉపాధ్యాయ పరిషత్ కార్యదర్శి శ్రీ టి పీరు సాహెబ్ ప్రసంగం తర్వాత సమావేశం ముగిసింది

తూర్పు గోదావరి జిల్లా ఉపాధ్యాయ సంఘ సమావేశం

కాకినాడ, డిసెంబరు 20

తూర్పు గోదావరి జిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘ సమావేశం మొన్న కాకినాడ ఎస్. జి. టి. భవనమునందు జరిగింది. అధికసంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు రాష్ట్ర టీచర్సు ఫెడరేషన్ నుండి వచ్చిన సభ్యులర్స్. సందేశములు చదివారు. శ్రీ డి. వి. సుబ్బారావు సమావేశానికి అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ ఎం. నరసింహస్వామి కార్యదర్శి నివేదిక, జమాఖర్చులు ప్రవేశపెట్టగా ఏకగ్రీవముగా ఆమోదింపబడినవి.

'ఉపాధ్యాయ పత్రిక' క్యాంపైన కాలంలో జిల్లా మొత్తములో యిప్పటివరకు 100 చందాలు చేర్పించినట్లు నెలాఖరుకు 500 పత్రికలకు చందాలు చేర్పించాలని కోటాలు తీసికొన్నారు.

డిసెంబరు 27 వ కార్యక్రమము జయప్రదం చేయాలని నిర్ణయించుకొన్నారు. జనవరి 5 న పని నిలుపుదల ఉద్యమాన్ని జయప్రదం చేయాలని, అందుకుగురించి జిల్లాలో వర్తమాన కార్యక్రమం జయప్రదం చేయాలని తీర్మానించారు.

సభలు-సమావేశాలు

ఆంధ్ర రాష్ట్ర మునిసిపల్ కాంటిటీ మేప్లీనరీ సమావేశం జనరల్ కౌన్సిల్ సమావేశము తేది 25-12-66 ఆదివారం మధ్యాహ్నం గం. 2 లకు ఏలూరు అంజనేయ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ గ్రంథాలయంలో జరుగుతుంది.

ఉయ్యూరు చక్కెర ఫ్యాక్టరీలో దశారీల బెడద :

కార్మికులకు జరుగుతున్న అన్యాయం

ఉయ్యూరు, డిసెంబరు 21

కృష్ణాజిల్లా ఉయ్యూరు పంచదార ఫ్యాక్టరీలో ఒక విధానిపరం గుమాస్తాలను కార్మికులకు మధ్య యిటీవల కాలంలో బలపడింది. వీరు ట్రేడ్ యూనియన్ చట్టము లను, కనీస న్యాయసూత్రములను బాహాటంగా ఉల్లంఘించుచున్నారు. సంఘచైతన్య బలంలేని కార్మికులపై వీరు సులభాసాధ్యంగా అత్యాచారాలు చేయగలుగుతున్నారు. కార్మికులకు అశలుచూపుటం, కాదంటే అక్రమాలను పూనుకోవటం. లంచాలు, పనిముట్ల బాహాటంగా గుంజటం జరుగుచున్నది. తమకు లంచములు యిచ్చిన వారికే కొత్తగా ఉద్యోగములు ఏర్పాటుచేయటం జరుగుచున్నవి. లంచము యిచ్చిన వారికే గేట్సు స్కేల్సు విషయములలో నిపాదు చేయుటం. తమకు వాటాలు యిచ్చినవారికే దెప్పి కూలీ పనులు చేయించటం, బెనాసిడ్లు మోయుట మొదలగు కాంట్రాక్టు పనులను యిచ్చుట జరుగుచున్నది. 30 సంవత్సరములు పరిచారిక దక్షతగల యీ ఫ్యాక్టరీలో యీ విధానీల విప్లవవిషికి అంతం లేకుండా ఉంది.

ముఖ్యకొన్ని ఉదాహరణలు :

1. సంవత్సర ఫ్యాక్టరీ కార్మికులు తమ పనులలో తరతరాలుగా పనులను తమ బిడ్డలకే యీ యవలయునని డిమాండు పెట్టించుచున్నారు వారి బిడ్డలు లెయిలేక నాయకు నీకనులనుండి యీప్రాంతాలను మొదలగు నెక్కిన్నులో పనిచేయు 30 మందిని యీ సీజనులో తీసుకోకుండా కొత్త వారిని నియమించినారు. 1952వ సంవత్సరం ఇటువంటి సమస్యలపై ఆందోళన చేయగ కమిషనరు యిచ్చిన వుత్తరువులను యిక విస్మరించ.

2. సంవత్సరాలకొలదిగా ఎంతో అనుభవముతో మిషనులపేర పనిచేయువారిని బాయిలరు కూలీలుగా పేని పోస్టు మోయుంటం, ఏమీ తెలియని కొత్తవారిని మెషనుల మీద నియమించటం జరుగుతున్నది. మంత్రి మొదలుగాని, ఫ్యాక్టరీలు గాని ఇది లాభకరం కాదు.

3. బాయిలరు ట్యూబు కాక్ యిచ్చి బదా బదలై నష్టం కలుగజేసింది. సెంట్రిఫ్యూగల్ మిషను 16 ముక్కలైంది

4. సీజను ప్రారంభమై యిరా నెల రోజులన్నా కాలేదు రెండు ప్రమాదాలు జరిగాయి. ఒక కార్మికుడు మరణించాడు. ఒక కార్మికుడు రెండు ప్రక్కల మధ్య పూడ్చుడు.

5. కార్మికుడు పని చేసిన రోజు కూడా పనిచేయలేదని మెమోలు యిస్తున్నారు. షిఫుడు కొత్తవి ఏర్పాటుచేయనారు. కార్మికులందరికీ తెలియచేయుటంలేదు బాధ్యతలేకుండా పనిచేసినవారిపై తాము చేసిన కొత్త షిఫులకు రాసుకొనా తమ ఆజ్ఞ ఇక్కడివారిని మెమోలు యిస్తున్నారు.

6. డ్రైవరు కూలీపనులు బెదాయించుటలోను, బెనాసిడ్లు మోయుట మొదలగు పనులు కంట్రాక్టు చుట్టుపట్ల మొదలగు విషయములలో జరిగిన కుంభకోణములు గురించి అధికారులు విచారించుతారా అని కార్మికులు ఆలోచిస్తున్నారు.

కంపెనీ ప్లాంటు మానేజరుగారు ఈ సమస్యలు పరిష్కరించుటకు పూనుకుంటే ఫ్యాక్టరీ సూపరింటెండెంటు ఆదాయం పెరుగుతుంది. కార్మికులకు సంతృప్తి కలుగుతుంది. ఈ విధముగా సమస్యలు పరిష్కరించుటకు పూనుకుంటే ఫ్యాక్టరీ యూనియను సిద్ధంగావుంది. లేదంటే ఈ విషయములను ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళ్ళుటకు సిద్ధంగావుంది.

ఢిల్లీలో జరిగే అఖిలభారత విద్యా మహాసభలు

ప్రదేశ్ టీచర్స్ యూనియన్ కార్యదర్శి సూచనలు

విజయవాడ, డిసెంబరు 19

ఆంధ్రప్రదేశ్ టీచర్సు యూనియన్ కార్యదర్శి శ్రీ పి. శ్రీరామమూర్తి ఇలా ప్రకటిస్తున్నారు:

అఖిలభారత విద్యా సంఘాల సమన్వయ ఆధ్వర్యమున 41 వ అఖిలభారత విద్యా మహాసభలు డిసెంబరు 27-31 తేదీలలో ఢిల్లీలో ఢిల్లీ యూనివర్సిటీ ఆవరణలో జరుగుతాయి. ప్రముఖ విద్యావేత్తలు పాల్గొంటున్నారు. విద్యా వస్తు ప్రదర్శన కళా ప్రదర్శనలు ఏర్పాట్లున్నవి మొత్తం 20 విద్యా విభాగ సమావేశాలు జరుగుతాయి. కీర్తిశేషులైన విద్యావేత్తలు యూ. ఇతి స్మారక ఉపన్యాసాలుంటాయి. కొఠారి కమిషన్ నివేదికపై ప్రత్యేక గోష్ఠులు గలవు.

ఈ సభలకువెళ్ళే ప్రతినిధులకు రైల్వే కన్‌సెషన్ గలదు. ఆంధ్రప్రదేశ్ టీచర్సు యూనియన్ యీ సమావేశాలు అనుబంధమై వున్నది. గాన ఎ. పి. టి. యు. సభ్యులు ఈ కన్‌సెషన్ సౌకర్యం పొందటానికి అర్హులు. కాన అర్జీపాలు మ. 10 లు నాటికి కమారినాయిపేట, విజయవాడ-2 కు పంపిన మేరకు రైల్వే కన్‌సెషన్ పొందవలసి వుంటుంది. ఈ పద్ధతి అఖిలభారతసమన్వయ చేర్పబడుతుంది. టీచర్లు ఈసౌకర్యం వినియోగించుకొని ఢిల్లీసభలకు హెచ్చు సంఖ్యలో హాజరు కావలసిందుకు కోరుచున్నాను.

ఢిల్లీలో దరి ఎక్కువగాన ఉన్నవుపుడు కలిగియుండుట అవసరము.

డా॥ జి. సుబ్బరాజుకు సన్మానం

రాజమండ్రి, డిసెంబరు 28

ఆంధ్రప్రదేశ్ హోమియోపతిక్ మెడికల్ ఎసోసియేషన్ కోస్తా ఆంధ్ర శాఖ సర్వసభ్య సమావేశం మొన్న నాయుడుకాలం విజ్ఞాన జ్యోతి యోగ కాలేజీలో డా॥ రామకృష్ణారావు అధ్యక్షతను జరిగింది.

అందులో హోమ్యోపతి మార్గంలో పెన్సిలిన్ కనిపెట్టి, కేంద్రప్రభుత్వంచే రు. 5,000/- బహుమతిపొందిన డా॥ జి. సుబ్బరాజును సన్మానించారు.

డా॥ పిలా దిక్షితులు, డా॥ రామకృష్ణారావుగారలు శ్రీ సుబ్బరాజు కృషిని ప్రశంసించి, హోమ్యోపతి వైద్యానికి చేసిన సేవను ప్రశంసించారు. (ఎ.వి.)

ధాన్యం షాపులకై రైల్వే కార్మికుల డిమాండ్

రాజమండ్రి

రేడియో

శనివారం డిసెంబరు 24
శక 1888 ★ పుష్య 3

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6-00 వందేమాతరం- సుప్రభాతం-ప్రసారవిశేషాలు; 6-10 భక్తిరంజని; 6-40 ఆం. వా; 6-45 సూక్తిముక్తావళి; 6-50 బజారు ధరలు; 7-00 తె. వా; 7-15 సంగీత శిక్షణ-సీనియర్లకు; 7-30 పాలవెల్లి; 8-00 ఆం. వా, 8-15 హిం. వా; 8-30 వాద్య బృందం; 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు; 1-00 హై. రిలే; 1-30 ఆం. వా; 1-40 హిం.వా; 1-50 తె. వా; 2-00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 స్థానిక ప్రకటనలు; 5-35 అధ్యాత్మ రామాయణ కీర్తనలు; 6-00 ఆం. వా; 6-05 వాద్య బృందము; 6-15 ప్రాం. వా 6-25 ముఖ్య ప్రకటనలు; 6-30 వంట సీసులు; 7-00 తె. వా; 7-15 దీక్ష; 7-30 పుస్తక సమీక్ష; 7-45 హై. రిలే; 8-00 కల్పలత; 8-30 రేడియో న్యూస్ రీల్; 8-40 క్రిస్టమస్ పాటలు; 9-00 ఆం. వా; 9-15 వార్తలు; 9-20 విరామ సంగీతము; 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమం; 11-00 ఆం. వా; 11-05 జన గణ మన - ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోసై.)

ఉదయం: 6-00 వందేమాతరం - సుభోదయం-ప్రసారవిశేషాలు; 6-10 భక్తిరంజని; 6-40 ఆం.వా; 6-45 సూక్తిముక్తావళి; 6-50 వాద్యగోష్ఠి; 7-00 తె. వా; 7-15 వి. రిలే; 7-30 పిల్లిక్రిస్తుపాటలు; 7-45 సుగమసంగీత; 8-00 ఆం. వా; 8-15 హిం. వా; 8-30 విజయవాడ వలె; 9-00 ప్రసార సమాప్తి.

11.45 మాధ్యమిక పాఠశాలలకు. ఉర్దూ; 12.05 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు; 1-00 వి. రిలే; 1-30 ఆం. వా; 1-40 చిత్రవళి; 1-50 తె. వా; 2-00 వాతావరణ సూచన; 2.10 ఉ. వా; 2.20 దహల్ సహల్; 3-00 కన్నడ శ్రోతలకు; 3-15 మరాటీ శ్రోతలకు; 3-30 బాలానందం; 4-00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 స్థానిక ప్రకటనలు; 5-35 విజయవాడ వలె; 6-00 ఆం. వా; 6-05 ప్రాం. వా - ఉర్దూ; (హైద్రాబాద్ - కడపలు మాత్రమే) 6-15 ప్రాం. వా; 6-25 ముఖ్య ప్రకటనలు; 6-30 వ్యావసాయిక విషయాలు; 7-00 తె. వా; 7-15 దీక్ష; 7-30 వి. రిలే; 7-45 హుస్సేన్ సాగర్ - నాటిక; 8-00 హిందీ ప్రసంగం; 8-10 సరిదయ పత్రం; 8-20 ఆటల సమీక్ష- ఉర్దూ; 8-30 రేడియో న్యూస్ రీల్; 8-40 వి. రిలే; 9-00 ఆం. వా; 9-15 ఉ. వా; 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము; 11-00 ఆం. వా; 11-05 హిం.వా; 11-10 వాతావరణసూచన జన గణ మన - ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - (బి)

476.3 మీ. (900 కిలో సై)

సాయంత్రం 5-30 నుండి రా॥ 10-40వరకు శనివారములు మాత్రము

(సా॥ 5-30 నుండి రాత్రి 11-10 వరకు)

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)

సా॥ 5-30 నుండి రా॥ 10-40 వరకు

80.42 మీ. (3335 కిలో సై.)
[హైద్రాబాద్ మాత్రమే]

ఉదయం: 6-00 హై. ఎ. వలె; 7-45 ప్రసార సమాప్తి.

62.50 మీ (4800 కిలోసై)

8-00 హై. ఎ. వలె; 9-00 ప్రసారసమాప్తి.

42.02 మీ. (7140 కిలోసై)

11.45 వయోలిన్; 12-05 ప్రసార సమాప్తి

మధ్యాహ్నం: 12-30 హై.ఎ.వలె; 2-10 చిత్రసీమ; 2.30 ఏకాకి సహోత్సాహము - హరికథ; 3-30 హై.ఎ.వలె; 4-00 సమాప్తి.

62.50 మీ. (4800 కిలోసై.)

సాయంత్రం: 5-30 హై. ఎ. వలె; 7-00 తె. వా; 7-15 హై. ఎ. వలె; 8-00 సంగీతోత్సవం; 8-20 వయోలిన్; 8-30 హై.ఎ.వలె; 9-00 హై. ఎ. వలె; 9-15 వార్తలు; 9-20 విరామసంగీతం; 9-30హై. ఎ. వలె; 11-10 వాతావరణ సూచన - జన గణ మన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై)

ఉదయం: 6-00 వందేమాతరం, మంగళ గానం; 6-40 ఆం.వా; 6-45 సంగీతామృతం 7-00 తె. వా; 7-15 సంగీత మంజరి; 7-30 యోగం సంతానం; 8-00 ఆం. వా; 8-15 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11-55 ప్రాంతీయ తెయిదిగళ్; 1-00 ఆంగ్లమున; 1-30 ఆం. వా; 1-40 హిం. వా; 1-50 తె. వా; 2-00 ప్రసార సమాప్తి.

(5-30నుండి6-40వరకు 60.98 మీ.షైగూడా)

సాయంత్రం: 5-30 అంగ్లం; 6-00 ఆం. వా; 6-05 ప్రాంతీయ తెయిదిగళ్; 6-15 విరామ సంగీతం; 6-20 స్థానిక ప్రకటనలు - కార్యక్రమ వివరణ; 6-45 జాన్ వాద్యం; 7-00 తె. వా; 7-15 చిత్రగానం; 7-30 గీత మాలిక; 8-00 క్రిస్టమస్ సందేశం; 8-15 హిందీప్రసంగం; 8-30 న్యూస్ రీల్ 8-45 వయోలిన్ త్రయం; 9-00 ఆం. వా; 9-15 వార్తలు; 9-30 క్రిస్టమస్ వాద్యం; 11-00 ఆం. వా; 11-05 వాతావరణ సూచన - జన గణ మన - ప్రసార సమాప్తి.

బల్గేరియా కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర

బాల్కన్ పర్వతాలలో 'బాల్కోజా' అనే శిఖరం మీద 1891 సంవత్సరం. ఆగస్టు రెండో తేదిన బల్గేరియా మొట్ట మొదటి సోషలిస్టు కాంగ్రెసు సమావేశం జరిగింది. అదటనే బల్గేరియాను సోషల్ డెమొక్రటిక్ పార్టీ ఆవిర్భవించింది. (1894 తర్వాత ఈ పార్టీ పేరు బల్గేరియను వర్కర్సు సోషల్‌డెమొక్రటిక్ పార్టీగా మార్చబడింది. అపుడే యీ పార్టీ నియమావళి, నిబంధనావళి, కార్యక్రమ రూపొందించబడింది.)

బల్గేరియను వర్కర్సు సోషల్ డెమొక్రటిక్ పార్టీ పదవ కాంగ్రెసు (మహాసభ) 1903 సంవత్సరం జులై 6 న జరిగింది, ఆ మహాసభలో పార్టీ నుండి మితవాద అభివృద్ధి నిరోధకులను బయటకు పంపివేయుట జరిగింది. ఆ తదుపరి ఈ పార్టీ విప్లవకరమైన మార్క్సిస్టుపార్టీగా, శ్రామికవర్గ ప్రజల అధినేతగా రూపొందింది.

మితవాద స్వార్థ పరులను బయటకు పంపిన తర్వాత, బల్గేరియాను వర్కర్సు సోషల్ డెమొక్రాటిక్ పార్టీ (వామపక్ష సోషలిస్టులు) దిమిటర్‌బ్లగోవ్, జారికిర్కోవ్ జార్జి దిమిత్రోవ్ వాసిల్ కాలోవ్ తదితరుల నాయకత్వాన - సోషలిజం సిద్ధాంతాలను ప్రజలలో వెదజల్లేందుకు అనంతమైన కృషి చేసింది. ఆవిధంగా శ్రామికవర్గ ప్రజలను సమీకరించి, బలిష్టమైన కార్మికోద్యమాన్ని సృష్టించేందుకు కృషి చేసింది.

1917 వ సంవత్సరం అక్టోబరు విప్లవం రష్యాలో జయప్రదమైంది. ఆ విప్లవాన్ని బల్గేరియను పార్టి మనసారా అభినందించింది. ప్రపంచంలోని మొట్ట మొదటి సోషలిస్టు రాజ్యాన్ని నిల్పుట పెట్టడానికి ప్రయత్నించిన విప్లవ వ్యతిరేకులకు వ్యతిరేకంగా ఈపార్టి పోరాటంసాగించింది.

1919 మార్చిలో రెండవ అంతర్జాతీయ సమావేశం జరిగింది. ఆ నాయకుల స్వార్థ పరమైన దేశద్రోహ సిద్ధాంతాన్ని ఖండిస్తూ, బల్గేరియన్ వర్కర్సు సోషల్ డెమొక్రటిక్ పార్టీ (అతివాద సోషలిస్టులు) ఉమ్మడిగా వచ్చి మూడవ అంతర్జాతీయ (థిర్డ్ ఇంటర్నేషనల్) వర్గంలో చేరింది.

1919 లోనే బల్గేరియను వర్కర్సు సోషల్ డెమొక్రటిక్ పార్టీ (వామపక్ష సోషలిస్టులు) ఇరవయివ రెండవ మహాసభ జరిగింది. ఆ మహాసభలో పార్టీ పేరు బల్గేరియను కమ్యూనిస్టు పార్టీగా మార్చారు. అదే మహాసభను బల్గేరియను కమ్యూనిస్టుపార్టీ ప్రథమ మహాసభగా పరిగణించారు. ఈమహాసభలో ఒక కార్యక్రమాన్ని లెనిన్ నినాదాల ఆధారంపై రూపొందించారు. ప్రజల సాయుధ విప్లవం జరిపి, సోవియటు ప్రభుత్వం - శ్రామికవర్గ నియంతృత్వం నెలకొల్పాలని నిర్దేశించిందా మహాసభ.

బల్గేరియా కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన ప్రపంచంలో మొట్ట మొదటిసారిగా 1923 సంవత్సరం సెప్టెంబరు 23 వ తేదీన ఫాసిస్టు వ్యతిరేక తిరుగుబాటు ప్రారంభించబడింది. ఫాసిస్టు నియంతృత్వాన్ని పడద్రోచి, కార్మికుల రైతుల ప్రభుత్వం నెలకొల్పాలనే ధ్యేయంతో యీ విప్లవం ప్రారంభించబడింది. ఫాసిస్టు ప్రభుత్వ సేనలతో వీరోచితంగా పోరాడుతూ దాదాపు 20,000 మంది కమ్యూనిస్టులు, బల్గేరియను అగ్రారియను యూనియను సభ్యులు ప్రాణాలను అర్పించారు.

ఒక ప్రక్కన ఫాసిస్టు ప్రభుత్వ దమన కాండ, రెండో వైపున శ్రామికవర్గ ప్రజల ఆగడాట్లు, ఈ దశలో బల్గేరియన్ కమ్యూనిస్టుపార్టీ తన కార్య కలాపాలను రహస్యంగానే నిర్వహించవలసి వచ్చింది. ఈ స్థితిలో బల్గేరియన్ కమ్యూనిస్టుపార్టీ మొదటి రహస్య సమావేశం సోఫియా నగరం దగ్గర విటోషా అనే పర్వత శిఖరం మీద 1924 వ సంవత్సరం మే లో జరిగింది. కమ్యూనిస్టు పార్టీ కిది అతిక్లిష్టమైన అతి కఠినమైన సమయం. ఇలాంటి కష్టదశలో ఈ సమావేశానికి, సెంట్రలు కమిటీపై పూర్తి విశ్వాసం వున్న వారినందరిని కలిసికట్టుగా పని చేసేటట్లుగా పార్టి కృషి చేసింది.

1933సంవత్సరం ఫిబ్రవరి 27న నాజీదుర్దాన్తులు రైష్‌స్టాగ్‌కు నిప్పంటించి ఆ నేరాన్ని పార్టీపై మోపారు. అపుడు బల్గేరియను కమ్యూనిస్టు పార్టీ నాయకులు. అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ నాయకులలో ఒకరు అయిన జార్జి దిమిత్రోవ్, లీప్జిగ్‌లో ప్రారంభమయిన విచారణలో అనన్యసామాన్యమైన ప్రతిభతో వాదించి నాజీదుష్టులు దుశ్చర్యలను పటాపంచలు చేశాడు. ఈ విచారణలో దిమిత్రోవ్ వాదనను నాజీలకు ఒకగట్టిదెబ్బ - నాజీ వ్యతిరేక విప్లవోద్యమానికి ప్రపంచంలో యిది అంకురార్పణ అని చెప్పవచ్చు.

1936 సంవత్సరంలో బల్గేరియను కమ్యూనిస్టుపార్టి ఆరవ ప్లనం సమావేశం జరిగింది. అందులో అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమం ఏడవ మహాసభను సంబంధించిన తీర్మానాలను ఆమోదించి, నూతన లెనిన్వాదమార్గాల కనుగుణంగా - ప్రజాస్వామ్య శక్తులకు చెందిన అన్నిరకాల శ్రామికవర్గ ప్రజలను బహుజనపరచి, పాప్యులర్ ఫ్రంటు ఆధ్వర్యాన ఫాసిజంకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగించడానికి తగిన కార్యక్రమం రూపొందించబడింది.

అతివాద సెక్టేరియను ధోరణిని అరికట్టడానికాను ఈ ప్లీనరీ సమావేశంలో తగు గట్టి చర్యలు తీసుకోబడ్డాయి.

1941 సంవత్సరం జూన్ 24 బల్గేరియను కమ్యూనిస్టుపార్టి చరిత్రలో మరువరానిది. బల్గేరియాలో తష్టపడేసిన నాజీ పిల్లను సైన్యాలు మీదకు, వాళ్ళనుతోత్తులుగానున్న బల్గేరియను ఫాసిస్టు ముఠాలైనను సాయుధ తిరుగుబాటు చేయాలని బల్గేరియా కమ్యూనిస్టుపార్టీ పొలిట్ బ్యూరో ఆరోజున నిర్ణయించింది. దాని కనుగుణంగా 1941 జూలై నెలలో మొదటి గెరిల్లాదళం బల్గేరియాలో ఏర్పాటుచేయబడింది.

జులై 17. 1942 న జార్జి దిమిత్రోవ్ బొరడీవో ఫారెస్టులాంటు ప్రంటు విస్తృత పరచబడి దాని ఆధ్వర్యాన హిస్తోవాటివ్ రహస్య రేడియో కేంద్రంనుండి ప్రసారం ప్రారంభించబడింది. రహస్య ఫారెస్టులాంటు ప్రంటు కమిటీలు, అన్నిరకాల ప్రజాతంత్ర శక్తుల, ఫాసిస్టు వ్యతిరేక శక్తులతో ఏర్పాటు చేయబడ్డాయి. ఫాసిస్టు ప్రభుత్వాన్నిపడగొట్టి, నాజీ మూకలను బయటకు కొట్టడానికి ఈ కమిటీలు కట్టుదిట్టం చేయబడ్డాయి.

1944 సంవత్సరం సెప్టెంబరు 8,9 తేదీలలో గెరిల్లాలు సాయుధులైన ప్రజలు, ప్రజా పక్షంలోకి వచ్చి చేసిన సైనిక దాడులు - అందరూ కలిసి ఫాసిస్టు ప్రభుత్వంను తుదముట్టించి పాదర్‌లాంటు ప్రంటు ప్రభుత్వాన్ని నెలకొల్పింది.

1945 డిసెంబరులో బల్గేరియాకమ్యూనిస్టు పార్టీ అయిదవ మహాసభ జరిగింది అందులో జార్జి దిమిత్రోవ్ పార్టీ రిపోర్టును ప్రవేశపెట్టారు. 1944 సంవత్సరం కీలక తేదీన జరిగిన చారిత్రాత్మక విప్లవ లక్ష్యం లేమిటో - బల్గేరియాలో అనుబంధపరచవలసిన సోషలిస్టు విప్లవం ఏ విధంగా కొనసాగించాలో, పార్టీ బల్గేరియాలో సోషలిస్టు సమాజం నిర్మించుటలో పార్టీ అనుసరించవలసిన కార్యక్రమ సమీమిలో యీ అయిదవ పార్టీ మహాసభలో నిర్వచించుట జరిగింది.

1956 సంవత్సరం ఏప్రిల్ నెలలో బల్గేరియా కమ్యూనిస్టుపార్టీ ప్లినరీ సమావేశం జరిగింది. దానినే ఏప్రిల్ ప్లినరీ సమావేశం. అని పిలవడం అలవాటయింది, కమ్యూనిస్టు పార్టీలో కొంతకాలంనుండి వేళ్ళూనుకుంటున్న వ్యక్తిపూజ తత్వంవలనజరిగే ప్రమాద సమీమిలో ఈ సమావేశంలో గుర్తించుట జరిగింది.పార్టీలోను, ప్రభుత్వ నాయకత్వంలోనూ చెలినను సూత్రాలనుసూత్రులను తిరిగి పూర్తిగా అన్వయించాలని యీ ఏప్రిల్ ప్లినరీ సమావేశంలో ఒక విస్తృత కార్యక్రమం ఆమోదించబడింది. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, బల్గేరియాలో సోషలిస్టు విప్లవాన్ని మరింత ముందుకు తీసుకొనిపోవడానికి దారి తీస్తాయి.

1962, నవంబరు నెలలో పార్టీ ఎనిమిదవ మహాసభ జరిగింది. బల్గేరియాలో సోషలిస్టు సమాజాన్ని అభివృద్ధి పరచేందుకు గాను అవలంబించవలసిన ఇరవై సంవత్సరాల ప్రణాళిక బట్టి రూపొందించబడ జరిగింది. ఈ మహాసభలో ఎనిమిదవ మహాసభలో నిర్ణయించిన మేర అభివృద్ధి ఎంత వరకు సాధించబడిందో ఈ సంవత్సరం, ఈ నెలలో జరగబోయే తొమ్మిదవ మహాసభలో పరిశీలించబడుతుంది.

శ్రీ కాట్రగడ్డ వెంకట్రామయ్య స్మారకసభ ఏర్పాట్లు

రేపల్లె, డిసెంబరు 20

గుంటూరుజిల్లా, రేపల్లె తాలూకా పార్టి నాయకులు శ్రీ కాట్రగడ్డ వెంకటరామయ్య స్మారకసభ అప్పాపురంలో జనవరి 5 న జరుపుటకు నిర్ణయించారు. ఈ సందర్భముగా అప్పాపురంలో మొన్న రాత్రి కమ్యూనిస్టుపార్టి సభ్యుల సాధు భాతి పరుల సమావేశం అప్పాపురంలో జరిగినది. సమావేశమునకు శ్రీ కాట్లూరి ప్రకాశరావు అధ్యక్షతవహించారు.

ఈ స్మారక సభకు జిల్లాకమ్యూనిస్టు నాయకులు శ్రీ వంగలూరి కోటేశ్వరరావు నిర్ణయించారు. ఈ సంపుటిలో షేక్ స్పియరు, టైరన్, కీట్స్, షెల్లీ, వెర్డాయన్, గెటే గెర్కీ, రవీంద్రనాథ్ టాగూర్ గేయాలున్నాయి.

రష్యా-క్యూబాలమధ్య వీసా నిబంధనల సడలింపు

హవానా, డిసెంబరు 20

వాణిజ్య సంబంధమైన పనులపైక్యూబాకు వెళ్ళే సోవియట్ పౌరులకు, సోవియట్‌కు వెళ్ళే క్యూబా పౌరులకు వీసాలు వుండవలసిన అవసరం లేదని ఇక్కడి సోవియట్ రాయబారి, క్యూబా విదేశాంగమంత్రి రాఫుల్ రోవా నేటిక్కడసంయుక్తంగాప్రకటించారు.

ప్రపంచంలో కెల్లా పెద్ద టర్బైన్లు రష్యాలో నిర్మాణం

లెనిన్‌గ్రాడ్, డిసెంబరు 20

లెనిన్‌గ్రాడ్ మెటల్ వర్క్సులో ప్రపంచంలో కెల్లా పెద్ద టర్బైన్లను తయారు చేస్తూవున్నారు. ఒక్కొక్కటి 5,40,000 కిలో వాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయగలదు.

సాయనో-షుషేంస్కయా జల విద్యుత్ కేంద్రానికై వీటిని తయారు చేస్తున్నారు. ఇటువంటి టర్బైన్లు సంవత్సరానికి అక్కడ ఆరువుతారు. ఈ విద్యుత్ కేంద్రంలో 60 లక్షల కిలోవాట్ల విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది.

గుడివాడ సమితిలో కుటుంబ నియంత్రణ

గుడివాడ, డిసెంబరు 20

గుడివాడ సమితిలోని దోనపాడు గ్రామంలో మోటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆధ్వర్యమున కుటుంబ నియంత్రణ శిబిరం డిసెంబర్ 15 నుండి 17 వ తేదీ వరకు జరిగింది. పామునూరు సర్పంచ్ శ్రీ గుమ్మడి వీరయ్య జండా ప్రతిష్ఠావనగావించారు. సమితి అధ్యక్షులు శ్రీ ఎర్నేని వెంకటేశ్వరరావు శిబిరమును ప్రారంభించారు.శిబిరము అధ్యర్యమున జిల్లా కుటుంబ నియంత్రణ వుమన్ మెడికల్ ఆఫీసరు డాక్టర్ యమ్, వి. సీతగారిచే స్త్రీలకు 105 లూపులు అమర్చబడినవి. వెంట్రప్రగడ, మోటూరు ఆరోగ్యకేంద్రముల మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ కె. రామమోహనరావు, డాక్టర్ యస్. యస్. ప్రసాదరావుగార్లచే పురుషులకు 13 వేసక్టమీ ఆపరేషన్లు చేయబడినవి.

వెంట్రప్రగడలో

గుడివాడ సమితిలోని వెంట్రప్రగడ ఆరోగ్యకేంద్ర ఆధ్వర్యమున చుట్టుపక్కల గ్రామములలో కుటుంబ నియంత్రణ పక్షోత్సవ సందర్భమున కుటుంబ నియంత్రణ గురించి ప్రచారము చేయబడింది. 18 వ తేదీన వెంట్రప్రగడ ప్రాథమిక కేంద్రమందు కుటుంబ నియంత్రణ దినము జరుపబడెను.

రాజమండ్రి షాప్ ఎంప్లాయీస్ యూనియన్

రాజమండ్రి, డిసెంబర్ 21

రాజమండ్రి షాపు ఎంప్లాయీస్ యూనియన్‌ను ఏర్పరచవానికి 19 వ తేదీన పట్టణంలోని వివిధ షాపులకు చెందిన గుమస్తాలు శ్రీ మోటుపల్లి శ్రీరామమూర్తి అధ్యక్షతనుజరిగింది.

శ్రీ సబ్బారపు వల్లారావు, శ్రీ నీర సూర్యనారాయణ, శ్రీ వందన మల్లన్న, శ్రీ వక్కా వీరభద్రరావులు గుమస్తాలు పటిష్టవంతమైన సంఘంగా ఏర్పడవలసిన అవశ్యకతను గురించి ఎఫెలంగా ప్రసంగించారు.

షాప్ ఎంప్లాయీస్ యూనియన్ పేరుతో సంఘమును రిజిష్టర్ చేయించుటకును, షాప్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంటు సక్రమంగా అమలు జరుపవలసిందిగా లేబరు ఆఫీసరు గార్ని కోరుకూ తీర్మానించారు.

శ్రీ మోటుపల్లి శ్రీరామమూర్తి అధ్యక్షులు, శ్రీ వందన మల్లన్న, ఉపాధ్యక్షులు శ్రీ వక్కా వీరభద్రరావు, కార్యదర్శి సబ్బారపు వల్లారావు సహాయకార్యదర్శి శ్రీ వంగల శ్రీరామమూర్తి కోశాధికారిగాను, శ్రీయుతులు జగ్గంపూడిలక్ష్మీపతిరావు,సోరపల్లి శ్రీరాములు నేలగంటి సత్యనారాయణ గ్రంథిరామారావు, రామారి వెంకటేశ్వర్లు నేలగంటి అప్పారావు కోనేటి లక్ష్మణాచారి గారలు కమిటీ సభ్యులుగాను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

(వి. వి.)

తూర్పుగోదావరిజిల్లా స్థానిక సంస్థల మెడికల్ ఆఫీసర్సు అసోసియేషన్

రాజమండ్రి, డిసెంబరు 20

తూర్పుగోదావరిజిల్లా స్థానిక సంస్థలలో పనిచేసే వైద్యోద్యోగుల సమావేశం మొన్న సాయంత్రం డా॥ ఎం. వెంకటేశ్వరరావు (విజయవాడ) అధ్యక్షతను జరిగింది.

శ్రీ టి. వి. ఆంజనేయ శర్మ సభను ప్రారంభించారు.

అందరూ తూర్పు గోదావరిజిల్లా స్థానిక స్వపరిపాలన సంస్థల మెడికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఈ క్రిందివారితో ప్రారంభించబడింది.

అధ్యక్షులు: డా. ఎం. గౌరీపతిశాస్త్రి. కార్యదర్శి, డా. ఎ. మల్లిఖార్జునరావు, డా. కె. కామేశ్వరరావు, డా. బి. వి. జి. రావు, డా. కె. ఎస్. ఎన్. శాస్త్రి గారలు సభ్యులు.

డా. ఎస్. జె. చైనులు అధ్యక్షులు, డా. ఎస్. వి. ఆర్. గాంధి కార్యదర్శిగా పట్టణ సంఘంకూడా ఏర్పడింది. (వి. వి.)

సోవియట్ జీవితంలో ట్రేడ్ యూనియన్‌ల బహుముఖ పాత్ర

మద్రాసు, డిసెంబరు 20

సోవియట్ యూనియన్‌లో ట్రేడ్ యూనియన్లు పెట్టుకునేందుకున్న హక్కును గురించీ, సోవియట్ జీవితంలో అనిరంగాలలోనూ అవి నిర్వహించే పాత్రను గురించీ, మాస్కోలోని మోటారు రవాణా కమ్యూనికేషను కార్మిక సంఘ కార్యదర్శి అయిన గ్రచేవ్, ఇటీవల జీవానందం హాలులో, మద్రాసు హార్బరు వర్కర్స్ యూనియన్ తమ గౌరవార్థం చేసిన సన్మానసభలో మాట్లాడుతూ వివరించారు.

అఖిల భారత రేవు పనివారల ఫెడరేషన్ దీక్షిత సహాసభకు సౌహార్ద్ర ప్రతినిధులుగా హాజరైన సోవియట్ ప్రతినిధివర్గానికి నాయకులుగా గ్రచేవ్ మద్రాసు వచ్చారు. ఈ ప్రతినిధివర్గంలో యిద్దరు సభ్యులున్నారు. సోవియట్‌దేశ సముద్ర, నదీ కార్మిక యూనియన్‌లో అంతర్జాతీయ సంబంధాల ఉద్యోగి అయిన అలియాక్సిన్‌స్కీ, ఆ ప్రతినిధివర్గంలో రెండవ సభ్యుడు.

సోవియట్ యూనియన్‌లో ఫ్యాక్టరీలు, యంత్రాగారాల మేనేజిమెంటులో ట్రేడ్‌యూనియన్లు పాల్గొంటాయని గ్రచేవ్ చెప్పారు. అన్ని రాజకీయ కార్యకలాపాల్లోనూ కూడా ట్రేడ్ యూనియన్లు పాల్గొంటాయి. అమెరికన్ చలన వాదులకు వ్యతిరేకంగా పోరాడుతున్న వియత్‌నామ్ ప్రజలకు తమ మన్న గాఢమైన సానుభూతిని అని ప్రకటించాయి. తమ వేతనాలలో కొంత భాగాన్ని కొన్ని సందర్భాలలో పూర్తి వేతనాన్నికూడా వియత్‌నామ్ ప్రజల కిచ్చి సోవియట్ కార్మికులు వారికి సహాయపడుతున్నారు.

యంత్రాగారాలలో కార్మికుల ప్రమోజనాలకూ, దేశప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేసే తైరెక్టర్లను తొలగించే హక్కుకూడా సోవియట్ ట్రేడ్‌యూనియన్‌లకుంది. కార్మికులకు గృహాలను కేటాయించే పనిలో కూడ ట్రేడ్‌యూనియన్లు పాల్గొంటాయి. కార్మికుల ఆరోగ్యరక్షణ కోసం, కలవుల్లో విశ్రాంతి విడిదులకోసం అయ్యే ఖర్చులో 70 శాతం ట్రేడ్‌యూనియన్లే భరిస్తాయి. అస్వస్థులైన కార్మికులకు ట్రేడ్‌యూనియన్లు ఉచిత వైద్య సౌకర్యాలను కల్పిస్తాయి. సాంఘిక భీమాపథకాలు సరిగా అమలు జరిగేటట్లు కూడా ట్రేడ్‌యూనియన్‌లు చూస్తాయి. అంతేగాక, కార్మికుల మధ్య సాంస్కృతిక కార్యకలాపాలనుకూడా ట్రేడ్ యూనియన్లు నిర్వహిస్తాయి. కార్మికులు తమ సామర్థ్యాన్ని, పనిలో నాణ్యతను పెంచుకునేందానికి సోవియట్లు పోటీ కార్యక్రమాలను నిర్వహిస్తాయి.

సోవియట్ శ్రామిక ప్రజల తరుపున ఈ ప్రతినిధివర్గం, భారతీయ శ్రామిక ప్రజలకు అభినందనలను, శుభాకాంక్షలను అందజేసింది.

ఎ. ఎస్. కె. అయ్యంగార్ స్వాగతం

అంతకుముందు మద్రాసు హార్బర్ కార్మిక నాయకులైన ఎ. ఎస్. కె. అయ్యంగార్ సోవియట్ అతిథులకు స్వాగతం చెబుతూ, ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సంపాదించుకోడంలో భారతదేశ ప్రజలకు సోవియట్ ప్రజలు చేస్తూన్న నిస్వార్థ సోదర సహాయాన్ని కొనియాడారు. బంగారంతోను, వెండితోనూ తయారుచేయబడి నెహ్రూ బొమ్మ చిత్రింపబడిన ఒక ఓడ సమీపాన సోవియట్ అతిథులకు, బహూకరింపబడింది. సోవియట్ అతిథులు, మద్రాసు హార్బర్ వర్కర్స్ యూనియన్‌కు లెనిన్ విగ్రహాన్ని బహూకరించారు.

గుడివాడలో పొట్టి శ్రీరాములు వర్ధంతి

గుడివాడ, డిసెంబరు 19

పామర్రు భారతీ సమితి ఆధ్వర్యమున గుడివాడలో శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతుత్సవములు జరిగింది. శ్రీ యం. వెంకట లక్ష్మీ నరసింహరాజు సభకు అధ్యక్షత వహించిరి. శ్రీ శ్రీరాములుపై వ్రాసిన పాటలను పాడినారు.

శ్రీయుతులు యల్లంరాజు విజయరాయప్ప, కరెళ్ల నరసింహం, నెమ్మని వెంకటప్పయ్య, శాస్త్రి, కోగంటి దుర్గా మల్లికార్జునరావు తుమ్మలపల్లి శివరావు, పీచుగంటి సుబ్బారావు, గాన్లు శ్రీ శ్రీరాములుగారి త్యాగమును గొనియాడి జోహారు అర్పించారు.

వచ్చిమ గోదావరిజిల్లా అత్తిలిస్థానిక వ్యవసాయ విస్తరణాధికారి శ్రీ యం. సోమరాజు, స్థానిక వ్యవసాయ సిబ్బంది సహకారముతో, విత్తనముల నిత్తనివ్వడ ప్రదర్శన పరి ఉత్పత్తి ఉద్యమ పర్యవేక్షణ సభను ఏర్పాటుచేసి అధికదిగుబడి అధిక ఆదాయము. కొత్త పరిజ్ఞానముతోనూ పత్తులు గూర్చి వివరములు రైతులకు సూచించారు.

హుజూర్‌నగర్ తాలూకాలో

కమ్యూనిస్టు పార్టీని దెబ్బతీయడానికై కాంగ్రెస్‌తో మార్క్సిస్టుల మిలాఖత

హుజూర్‌నగర్, డిసెంబరు 21

నల్లగొండజిల్లా, హుజూరునగరు తాలూకాలో కమ్యూనిస్టుపార్టీ శాఖలను చీల్చుటానికి మార్క్సిస్టు కమ్యూనిస్టులు కాంగ్రెస్‌వారితో కలిసి కుట్రలు చేసే నీచ కార్యానికికూడా ఒడిగట్టుతున్నారు.

కల్లల చెర్వు గ్రామం హుజూరునగరు తాలూకాలోని ముఖ్య గ్రామాలలో మొదటి పూతమేగాక మొదటినుండీ కమ్యూనిస్టు పార్టీకి బలమైన కేంద్రంగా ఉంది. ఇప్పటికి జరిగినమూడు జనరల్ ఎన్నికలలో, ఒక ఉప ఎన్నికలో కాంగ్రెస్ కంటే కమ్యూనిస్టుపార్టీ ఎక్కువ ఓట్లు సాధించిన గ్రామం. రెండుసార్లు జరిగిన పంచాయతీ ఎన్నికలలోనూ కాంగ్రెస్‌ను ఓడించి కమ్యూనిస్టుపార్టీ గెలిచింది. బూర్జ్వాస్టు కమ్యూనిస్టులు కమ్యూనిస్టుపార్టీని దీర్చిన సందర్భంలో ఆగ్రామంలోని 32 మంది పార్టీ సభ్యులలో ఒక్క సభ్యుడుకూడా మార్క్సిస్టుపార్టీ రాజకీయాలను ఆమోదించడానికి సిద్ధంకాక యావన్మంది సభ్యులూ కమ్యూనిస్టుపార్టీలోనే వుండిపోయారు. గడచిన రెండు సంవత్సరాలలోనూ వచ్చిన మార్పేమీ లేదు. కల్లల చెర్వు గ్రామ రాజకీయాలలో కమ్యూనిస్టుపార్టీ ప్రధానపాత్ర నిర్వహించుకున్నది.

గత రెండు సంవత్సరాలనుండీ అక్కడి కమ్యూనిస్టుపార్టీశాఖను చీల్చుటానికి శ్రీ దొడ్డా నర్సయ్య సలహాల ప్రకారం మార్క్సిస్టు పార్టీ తాలూకా కమిటీ సభ్యుడు శ్రీ అందె నర్సయ్య భగీరథ ప్రయత్నాలు సాగిస్తున్నారు. 1964 పంచాయతీ ఎన్నికలలోనే కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులను ఓడించి బోడ్డు కాంగ్రెస్‌వారి స్వాధీనం కావటానికి లోపాలు కారిగా విపరీత ప్రయత్నాలు కొనసాగినవి.

కాని చైతన్యవంతులైన అక్కడి పార్టీ సభ్యులు వారివర్యలను సాగనుండా చేశారు. ఆరోజు లగాయతు నేటి వరకు గ్రామంలోని కొంత మంది కాంగ్రెస్ వారితో సంబంధాలు పెట్టుకొని, వారి ఆదరదంలతో కమ్యూనిస్టు పార్టీ సభ్యులను చీల్చుటానికి నీచాతి నీచమైన పథకములను అనుసరించుటకు కూడా వెనుకాడటంలేదు. కమ్యూనిస్టుపార్టీ గ్రామంలో బలం కలిగి వున్నంతకాలం పంచాయతీ బోర్డు తమ ఆధీనం కాదనీ, గ్రామ వ్యవహారాలలో కూడా కమ్యూనిస్టుపార్టీదే పైచేయిగా వుంటుందని తలంచిన కాంగ్రెస్‌వారు కమ్యూనిస్టు పార్టీని చీల్చి దెబ్బకొట్టడానికి ఇదేసరైన సమయంగాఎంచి మార్క్సిస్టుపార్టీవారికిఅన్ని రకాల సహకారాన్నీ అందించుటకు తలపడ్డారు.

కమ

ఉత్తరప్రదేశ్ ఉద్యోగుల సమ్మె

అఖిలభారత నాయకులతో సంప్రతింపులకు ముఖ్యమంత్రి

తిరస్కృతి: ముందు సమ్మె విరమించాలని షరతు

లక్నో, డిసెంబరు 21

ఉత్తర ప్రదేశ్ సమ్మె విషయంలో సహాయ నిరాకరణ నేడిక్కడ వచ్చిన, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల అఖిల భారత సంస్థ నాయకులను కలుసుకోవడానికి ముఖ్యమంత్రి శ్రీమతి సుచేతా కృపలాని తిరస్కరించారు.

15 రోజులుగా సాగుతున్న ఉద్యోగుల సమ్మె ముందుగా విరమించితే తప్పకుండా వారి నాయకులతో మాట్లాడేది లేదని ఆమె ప్రకటించారు.

రాష్ట్ర మంతటా యీరోజు హడావుడి జయప్రదంగా కొనసాగుతూనేవుంది. హోటళ్ళు, సివిల్ కోర్టు, ప్రభుత్వ ముద్రణాలయం, రోడ్డు రవాణా వర్క్‌షాపు, దాని జనరల్ మేనేజర్ కార్యాలయం, యిరిగేషన్, పి. డబ్ల్యు. డి. చీఫ్ యింజనీర్ కార్యాలయం పూర్తిగా మూతపడివున్నవి.

ఇప్పటి వరకు ప్రభుత్వం 453 మంది సచివాలయ ఉద్యోగులపై చర్యలు తీసుకుంటున్నది.

సాంస్కృతిక విప్లవానికి ప్రతిఘటన

సమసిపోలేదని చౌ-ఎన్-లై

టోక్యో, డిసెంబరు 21

సాంస్కృతిక విప్లవాన్ని ప్రతిఘటించే శక్తులు యింకా తారస్థాయిలోనేవున్నాయి. ఆ శక్తుల్ని పూర్తిగా పటాపంచలు చేయాలి. అని చైనా ప్రధాని చౌ-ఎన్-లై నిన్న యిక్కడ ఒక లక్షమంది ప్రజల హాజరైన ఒక పెద్ద బహిరంగసభలో చెప్పినట్లు యీ రోజు పెకింగ్ రేడియో ప్రకటించింది.

ఈ సభలో ప్రసంగించిన పార్టీ కేంద్ర కమిటీ నాయకుడు చెన్ పోటా, గతంలో కొద్ది మాసాల్లో వైస్ చైర్మన్ మావో ఒక కోటిమంది విప్లవ ఉపాధ్యాయులను, విద్యార్థులను, సాంస్కృతిక విప్లవ కార్యకర్తలను దర్శనమిచ్చారని చెప్పారు.

తన భర్త బాగా ఆరోగ్యంగానే వున్నారని, మావో సతీమణి చింగ్ చియాంగ్ యీ సభలో చెప్పినట్లు కూడా పెకింగ్ రేడియో తెలియచేసింది.

మహాజన్ కమిషన్‌తో మహారాష్ట్రసమితి సహాయ నిరాకరణ

షోలాపూర్, డిసెంబరు 21

మహారాష్ట్ర - మైసూరు సరిహద్దు సమస్యపై ప్రభుత్వం నియమించిన మహాజన్ కమిషన్‌తో సంప్రదించ మహారాష్ట్ర సమితి సహకరించదని అధ్యక్షులు శ్రీ ఉద్ధవరావుపాటిల్ నేడిక్కడ ప్రకటించారు.

కాంగ్రెసు ప్రభుత్వం మహాజన్ కమిషన్ నియమించడం ఎన్నికలస్టంటు మాత్రమేనని, అందుచేత ఆ కమిషన్‌తో చర్చలకు సమితి ప్రతినిధి వర్గాన్ని, పంపబోవడం లేదనీ, కాని సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ జయంతరావు తిలక్ కమిషన్‌కు ఒకవిజ్ఞాపన పత్రంమాత్రం యిస్తారని పత్రికలవారితో ఉద్ధవరావు పాటిల్ చెప్పారు.

గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని అక్కడ ఆధిక సంఖ్యాకులు మాట్లాడే భాషను భౌగోళికపరిస్థితులను సరిహద్దు సమస్య పరిష్కారానికి పరిగణనలోకి తీసుకోవాలని సమితి కోరుతుందని ఆయన పునరుద్ఘాటించారు.

తిరువనంతపురం, డిశంబరు 21

దియ్యం రేషను వాయిదాల పద్ధతిలో యిస్తున్నందుకూ, రేషను దియ్యంధరను పెంచినందుకు వ్యతిరేకంగా వందలాది రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వోద్యోగులు తిరువనంతపురం ప్రధాన విధుల్లో దీక్షలేగింపు జరిపారు.

త్రిచూర్‌లో కమ్యూనిస్టుల అరెస్టులు

త్రిచూర్, డిసెంబరు 21

రేషన్ తగ్గింపును, దియ్యం ధర హెచ్చించినందుకు నిరసనగా నేడిక్కడ జరిగిన ఆందోళన సందర్భంలో, స్థానిక కలెక్టరు కార్యాలయం ముందు పికెటింగ్ జరిపిన 40 మంది కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలను పోలీసులు నేడు అరెస్టు చేశారు.

శుక్రవారం అర్నెంయిదవరోజులో పార్లమెంటు సభ్యుడు శ్రీ కె. వారియర్ కూడా వున్నారు.

పికెటింగ్‌కుముందు శ్రీ వారియర్ నాయకత్వాన కమ్యూనిస్టు వాలంటీర్లు నగరంలో పూరేగింపు జరిపారు.

నిన్న యిక్కడ అరెస్టయిన 60 మంది మార్క్సిస్టు కమ్యూనిస్టు వాలంటీర్లను స్థానిక కోర్టులో వన్నేంచేసి రోజంతా విడిపించారు. శిక్షవిధించారు.

ఖిలాయ్‌లో 6వ ఉక్కుబట్టీ నిర్మాణం ప్రారంభం

రాయపూరు, డిసెంబరు 22

భిలాయ్ ఉక్కు కర్మాగారానికి చెందిన 6వ ఉక్కుబట్టీ నిర్మాణపనిని కర్మాగార మాజీ జనరల్ మేనేజరు శ్రీఇంద్రజిత్‌సింగ్ భిలాయ్‌వద్ద నిన్న ప్రారంభించారు.

ఈ ఉక్కు బట్టీ నిర్మాణ వ్యయం రు. 10 కోట్లకు పైగా ఉంటుంది. ఈ బట్టీ రోజువారీగా 17 వేలనుంచి 18 వేలటన్నుల ముడిఇనుమును ఉత్పత్తి చేస్తుంది. ఉక్కు కర్మాగార ఉత్పత్తి శక్తి 25 లక్షల టన్నుల నుంచి 32 లక్షల టన్నులకు పెరుగుతుంది.

6 వ ఉక్కుబట్టీ 1969 మధ్యభాగం నుంచి పనిని ప్రారంభిస్తుంది.

సోవియట్ చేరోదసీ నౌక ప్రయోగం

చంద్రమండల పరిశోధనకై

మాస్కో, డిసెంబరు 22

చంద్రమండల పరిశోధనకై సోవియట్ యూనియన్ నిన్న లూనా-13 అంతరిక్ష నౌకను జయప్రదంగా ప్రయోగించింది.

మానవుని చంద్ర మండల యాత్రకు అవసరమైన సమాచారాన్ని సాధ్యమైనంత గరిష్ట ప్రమాణం మేరకు సేకరించేందుకై ఈ ప్రయోగం ఉద్దేశించబడినట్లు చెప్పబడుతున్నది. బహుశా వచ్చే సంవత్సరంలోనే సోవియట్ యూనియన్ మానవుని చంద్ర మండల యాత్రకు పంపుతుందని వచ్చిన వార్తలకు సంబంధించిన కార్యక్రమంలో భాగంగానే ఈ అంతరిక్ష నౌకా ప్రయోగం జరిగినట్లు భావించబడుతున్నది.

ఈ రోదసీ నౌక లోనాటు నిన్న సోవియట్ 137వ కాన్వాస్ పరిశోధన ఉపగ్రహాన్ని నైతం ప్రయోగించింది.

ఈ ఉపగ్రహం భూమికి 1720 కిలోమీటర్ల ఎత్తున ప్రదక్షిణం చేస్తున్నది. ఈ ఉపగ్రహం లూనా - 13 రోదసీనౌక పరిశోధన సమాచారాన్ని అందించే వేధశాల పుంజగలదని భావించబడుతున్నది.

గత 12 మాసాలలోనూ సోవియట్ చంద్రమండల పరిశోధనకై ప్రయోగించిన లూనా 13 అంతరిక్ష నౌకలో నిన్న ప్రయోగించినది ఆరవది.

భారత కాలమానం ప్రకారం నిన్న సాయంత్రం 3 47 నిమిషాలకు ప్రయోగించిన లూనా - 13 సాఫీగా తన లక్ష్యం చేరుకొంటున్నది.

చంద్రమండలంలోని ఆ పరిసరాల వాతావరణ పరిస్థితిగురించిన సమాచార సేకరణకై ఈ ప్రయోగం జరిగిందని సోవియట్ శాస్త్రవేత్తలు ప్రకటించారు.

సోవియట్ శాస్త్రవేత్తలు ఈ రోదసీ నౌకను పరిశోధన నానంతరం భూమిని దింపగలరని భావించబడుతున్నది.

కేరళరాష్ట్ర సచివాలయంలో పనిబంద్

ఉద్యోగుల పికెటింగ్ ఫలితం

తిరువనంతపురం, డిసెంబరు 22

కేరళ ప్రభుత్వ సచివాలయానికి చెందిన 700 మంది ఉద్యోగులు యీ రోజు సచివాలయం ప్రధాన ద్వారంముందు పికెటింగ్ ప్రారంభించడంతో సచివాలయంలో పని పూర్తిగా స్తంభించింది. పికెటింగ్‌లో పాల్గొన్న వారిలో 130 మంది మహిళా ఉద్యోగులు వున్నారు.

పెటిట్లలో నెక్లస్‌హూపర్ డైజెస్ట్; యు.డి.సి.లు మరా వున్నారు. పికెటింగ్ చేస్తున్న వారిని పోలీసులువచ్చి బలవంతంగా ఆవతలకు లాగివేశారు.

మొదట 101 మంది ఉద్యోగులు గేటుముందు పికెటింగ్ ప్రారంభించారు. వారిని పోలీసులు బలవంతంగా లాగివేశారని తెలిసి సచివాలయంలోని వివిధ సెక్షన్లలో పనిచేస్తున్న వందలాది ఉద్యోగులు బయటికి వచ్చి గేటువద్దకు వచ్చారు. వెంటనే వారంతా వీరుకూడా పికెటింగ్ మొదలుపెట్టారు.

ఈ వార్త తెలిసి నగరంలోని మిగతా కార్యాలయాల ఉద్యోగులు, విశ్వవిద్యాలయంలోని ఉద్యోగులు సచివాలయం వద్దకు పరుగులెత్తుకు వచ్చారు.

పోస్టల్, టెలిగ్రాఫ్, బ్యాంక్ ఉద్యోగులు తమ కార్యాలయాలు వదలి నిరసన ప్రదర్శనలు ప్రారంభించారు.

"రాష్ట్రపాలన వెనుకకు పోవాలి" "ఎన్.జి.వోలు ఒంటరిగా లేరు" వారి పోరాటం వృథా పోదు" వగైరా నినాదాలతో తిరువనంతపురం వీధులు ప్రతిధ్వనించాయి.

సచివాలయం గేటుముందు సత్యాగ్రహం చేయటానికివచ్చిన 101 మంది ఉద్యోగులు ఈ రోజు సెలవు దరఖాస్తులు పంపారని, వాటిని ఆమోదించడం జరగదని ప్రభుత్వ ఉన్నతాధికారి ఒకరన్నారు.

కొట్టాయం, డిసెంబరు 21

బీహారు కరువు నివారణకు ముక్కంలోని జాతీయ క్రిస్టియన్ కౌన్సిల్ అత్యవసర సహాయ సంఘం పెయ్యి రూపాయలు విరాళం యిచ్చింది.

సైగాన్ రాజ్యాంగసభ సమావేశం

సైగాన్, డిసెంబరు 21

ఇటీవల ఎన్నికైన నూపమాత్రపు దక్షిణ వియత్నాం రాజ్యాంగసభ నేడిక్కడ సమావేశమై, ఎగువసభ, దిగువసభ రెండూ వుండే పార్లమెంటు నేర్పాటుకు అనుకూలంగా తీర్మానించింది. ఎగువ సభకు సెనెట్ అనీ, దిగువ సభను లెజిస్లేటివ్ అసెంబ్లీ అనీ పేర్లు నామకరణం చేశారు. సార్వజనీన వయోజన ఓటింగ్ పద్ధతిన ఎన్నికలు జరగాలనికూడా వీరు తీర్మానించారు.

ఉత్తర వియత్నాంపై అమెరికా దాడులు

సైగాన్, డిసెంబరు 21

నిన్నైనిక మండలం అవల ఉత్తర వియత్నాం సరిహద్దు లోపల పున్న, హనోయి సైన్యాలపైనా, వారి స్థావరాలపైనా ఈరోజు తమ విమానాలు భారీఎత్తున దాడులు నేసినట్లు, సైగాన్‌లోని అమెరికా సైనిక కార్యాలయం ప్రకటించింది.

అమెరికన్ విమానాలు నిన్న ఉత్తర వియత్నాం భూభాగంలోని లాంగ్‌బుస్ కైలు వంతెనపైనా, విన్ అనే మరో నగరంపైనా దాడులు చేశాయి.

త్వరలోనే జపాన్‌లో ఎన్నికలు

ప్రధాని సాటో సూచన

టోక్యో, డిశంబర్ 21

జపాన్ ప్రధాని ఇసాకుసాటో త్వరలోనే జనరల్ ఎన్నికలు జరిపిస్తామని నేడిక్కడ ప్రకటించారు.

దీనినిబట్టి త్వరలోనే పార్లమెంటు రద్దును ప్రభుత్వం నిర్ణయించవచ్చని పరిశీలకులు భావిస్తున్నారు.

బలీయమైన ప్రతిపక్షంగా వున్న సోషలిస్టుపార్టీ యిటీవల కొంతకాలంగా పార్లమెంటును బహిష్కరించుకూ వున్న పరిణామం దేశంలో పెద్ద రాజకీయ సంక్షోభం ఏర్పడిన విషయం పాఠకులెరిగినదే.

దేశంలో ప్రజాస్వామిక వ్యవస్థ సంక్షోభంలో పడింది. పార్లమెంటరీ విధానం మరి పోయేస్థితి ఏర్పడింది అనికూడా సాటో అన్నారు.

ఈ ప్రకటననుబట్టి యీ మధ్యకాలంలోగా పార్లమెంటుకు ఎన్నికలు జరగవచ్చని పరిశీలకులు ఊహిస్తున్నారు.

పార్లమెంటు రద్దు చేయబడాలని పాలక పక్షంలోనూ, ప్రతిపక్షాలలోనూ కొలది మాసాలుగా తీవ్ర ఆందోళన జరుగుతూ వుంది.

మామూలుగా నైతే, 1967 నవంబర్‌లో పార్లమెంటుకు ఎన్నికలు జరగవలసివుంది. అయినా ప్రధాని సాటో యీరోజు తనపార్టీ (లిబరల్ డెమొక్రటిక్‌పార్టీ) నాయకులతో సంప్రతించినమీదట పైనిర్ణయానికి రాకతప్పలేదు.

ప్రభుత్వనాయకులు చాలామందిమీదఇటీవల అవినీతి, అక్రమాలఫిర్యాదులు అనేకంవచ్చిన దృష్ట్యా సాటో ప్రభుత్వం ప్రజా విశ్వాసాన్ని కోల్పోయిందనీ, అందుకనే వెంటనేదేశవ్యాప్తంగా ఎన్నికలు జరగాలనీ ప్రతిపక్షాలు ఆందోళన చేస్తున్నవి.

ప్రభుత్వ పక్షంనుండి కొద్దివారాలక్రితమే రాజీనామా యిచ్చిన పూర్వమంత్రి అనే ప్రముఖుడు ఒకాయన గూడా ప్రతిపక్షాలతో చేరాడు.

గత వారంరోజులుగా జరుగుతున్న పార్లమెంటు సమావేశాన్ని ప్రతిపక్షాలన్నీబహిష్కరించాయి.

మరో వారంరోజులో పార్లమెంటురద్దు జరగవచ్చని ఈరోజు టోక్యో పత్రికలు రాశాయి.

మధిరలో పోటీకి తా॥ కమ్యూనిస్టు సమావేశం నిర్ణయం

మధిర, డిసెంబరు 22

ఖమ్మంజిల్లా మధిర నియోజకవర్గంలో కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి పోటీచేయాలని తాలూకా కమ్యూనిస్టుపార్టీ సభ్యులసమావేశం ఏకగ్రీవంగా నిర్ణయించింది.

(శ్రీ గుండుమలనేని నారాయణ అధ్యక్షతన నిన్నటిరోజుకడ సీతానగరంలో మధిర తాలూకా కమ్యూనిస్టు పార్టీ సభ్యుల సమావేశం జరిగింది.

ప్రదేశ్ కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ నల్లమలగిరి ప్రసాద్ జాతీయ అంతర్జాతీయ పరిస్థితులు, వచ్చే జనరల్ ఎన్నికల గురించి సమావేశంలో వివరించారు. శ్రీయుతులు రావెళ్ళ జానకిరామయ్య, నల్లమోతు సిద్ధయ్య ప్రభృతులతో సహా 115 మంది సభ్యులు సమావేశంలో పాల్గొన్నారు. శ్రీయుతులు కూనపు ప్రసాదరావు, తమ్మారపు గోపయ్య తాలూకా రాజకీయ పరిస్థితులపై నివేదిక ఇచ్చారు.

అనంతరం మధిర నియోజకవర్గంలోపార్టీ అభ్యర్థిని పోటీ పెట్టాలని ఈ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.

భువనేశ్వర్, డిసెంబరు 21

ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ నందిని త్రిపాఠీకి కోపిగా ఉత్తరవేసింది. మైనారిటీ చేసిన నిబంధనలు అయిన కొద్దిరోజులు దాటా షిఫ్రంతి రాజీనామాలని సూచన యిచ్చారు.

కెంజంరోజుల క్రితం త్రిపాఠీపంపి తిరిగి వచ్చిన పరిషత్తులు ఆయనసలహాగావుంటున్నారు.

శాసనసభ సభ్యత్వానికి శ్రీతామురాజ్ పోటీ

కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబరు 22

రానున్న ఎన్నికలలో కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ తామురాజ్ పంజాబు రాష్ట్రంలో తన స్వంత జానసభా నియోజక వర్గమైన పిలుపు నగర్ నుంచి పోటీ చేయబడ్డారని సి. టి. ఐ వార్తాసంస్థ తెలిపింది.

కేంద్ర ఎన్నికల సంఘం చేత శ్రీ రావు రాజు అభ్యర్థిత్వాన్ని ఆమోదించింది.

తమురాజ్ కాంగ్రెసు కమిటీ జానసభా స్థానాలకు, లోక్ సభా స్థానాలకు పంపిన కాగితాలు కేంద్ర ఎన్నికల సంఘం చేత అధికారికంగా ఆమోదించబడ్డ

కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల నిధికి చిట్టాపురం బీడీ కార్మికులవిరాళం

రు. 201 ల సమర్పణ; మరో రు 2000 లు వసూలుచేసి ఇవ్వడానికి నిర్ణయం

కోరుట్ల, డిసెంబరు 22

కరీంనగరం జిల్లా మెట్టుపల్లి తాలూకాలోని చిట్టాపురం గ్రామ బీడీ కార్మికులు కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల నిధికై రు 201ల విరాళం సమర్పించారు.



ఈ మొత్తాన్ని కార్మికులు ఇక్కడ జరిగిన బహిరంగ సభలో తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ సి. ప్రభాకర్‌కు అందజేశారు.

కోరుట్లలోని బీడీకార్మికులు కమ్యూనిస్టు పార్టీ ఎన్నికలనిధికి రు. 2000 వసూలుచేయటకు నిర్ణయించారు. కార్మికులు చాలా ఉత్సాహంతో పనిచేయుచున్నారు.

సర్వేపల్లి నియోజకవర్గంలో ఎన్నికల నిధికి విరాళం

కావలి, డిసెంబరు 20

నెల్లూరుజిల్లా, నెల్లూరు తాలూకా నర్సేపల్లి నియోజకవర్గము (రిజర్వుడు) లో పోటీ చేస్తున్న కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి శ్రీ పల్లా వేణయ్య (దక్షిణ నెల్లూరుజిల్లా వ్యవసాయ కార్మిక సంఘాధ్యక్షులు) గారి విజయాన్ని కాంక్షించూ కావలితాలూకా కమ్యూనిస్టుసమితి సభ్యురాలు మునగాల వెంకటమ్మ ఎన్నికల నిధికి విరాళంగా రు 100 లను యిచ్చారు.

క్రిస్మస్‌ముగియగానే తిరిగి సైనిక చర్యలు

వియత్నాంలో అమెరికన్ల ఉత్తరువు

సైగాన్, డిసెంబర్ 21

వచ్చే శుక్రవారం నాడు రాత్రి 11 గంటలు మొదలు క్రిస్మస్ సందర్భంగా ఇప్పటికి జరిగిన పోరాట విరమణ 48 గంటల వ్యవధి ముగియగానే, తిరిగి సైనిక కార్యకలాపాలు ప్రారంభించవలసిందిగా సైగాన్‌లోని అమెరికా సైనిక కార్యాలయం ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, దక్షిణకొరియా, థైలాండ్‌లలోనూ తమ సైన్యాలకు చెప్పి ఆదేశించినట్లు నేడిక్కడ తెలియవచ్చింది.

క్రిస్మస్ పోరాట విరమణ, వియత్నాం యుద్ధం సమస్యగాకి వత్తిడివలన వాడు స్వచ్ఛందంగా.

శ్రీ మీనన్‌కు సీటు నిరాకరించడం విచారకరం

శ్రీ గోవిందసాహా ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 21

తమకున్న బొంబాయి పార్లమెంటరీ నియోజక వర్గంలో శ్రీ వి. కె. కృష్ణ మీనన్‌కు కాంగ్రెసు పార్టీ టిక్కెట్టు ఇవ్వక పోవడం కాంగ్రెసుపార్టీ వ్యక్తులలో తీవ్ర వ్యతిరేకత జనించిందని ఉత్తరప్రదేశ్ కాంగ్రెసుకమిటి ప్రధాన కార్యదర్శి శ్రీగోవింద సాహా నేడిక్కడ తెలిపారు.

కాంగ్రెసుపార్టీలో యిప్పటివరకు విశ్వాసంలోనున్న వారికి విశ్వాసం సన్నగిల్లిందని పేర్కొన్నారు.

శ్రీ మీనన్‌కు టిక్కెట్టు నిరాకరిస్తూ నిర్ణయించడం విచారకరమైన విషయమని, శ్రీ మీనన్, కాంగ్రెసుపై ఈ నిర్ణయ ప్రభావాలుంటాయని అన్నారు.

బసవపున్నయ్యగోష్ఠి

(1 వ పేజీ తరువాయి)

కాంగ్రెస్ వాదుల్ని బలపర్చటానికి సిద్ధమవుతున్నదని అన్నారు.

ఈ విషయమై విలేకరులు అడిగిన మరి కొన్ని ప్రశ్నలకును జవాబుచెప్తూ ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తే కృష్ణమీనన్‌ను బలపరచవచ్చునని అన్నారు.

బంగ్లా కాంగ్రెస్ అసలు ఎవరికీ తెలియని పార్టీఅని పార్వతీపుర్లాలు కమ్యూనిస్టు వ్యతిరేక పార్టీ అని విమర్శించారు. మార్క్సిస్టుపార్టీ బలం విషయంలో తాను చెప్పే అంకాలను అమోదించే వారితోనే రాజీ అని పరోక్షంగా అన్నారు.

రోజు రోజుకు ఆర్థిక సంక్షోభం తీవ్రమవుతున్న పరిస్థితిలో ఎన్నికలు జరుగుతున్నవని, కాని అఖిలభారత స్థాయిలో కాంగ్రెస్‌ను వోడించటం సాధ్యంకాదని చెప్పారు.

నిజమైన పోరాటం ఎన్నికల తర్వాతేనట!

అందువల్ల ఎన్నికలప్రధానమైన నీడిక్కడ సమస్యను పరిష్కరించలేవనీ నిజమైన పోరాటం ఎన్నికల తర్వాతనే ప్రారంభమవుతుందని అన్నారు. ఎన్నికలపట్ల కమ్యూనిస్టుల వైఖరి ఏమిటో తనకు తెలియదన్నారు.

కమ్యూనిస్టుపార్టీ, మార్క్సిస్టుపార్టీల మధ్య సహకారముండే రాష్ట్రంలో సుమారు 100 సీట్లు రెండు పార్టీలు కలిసి గెల్చుకోటానికి వీలున్నదనీ అందులో 60 సీట్లు వరకూ తమకు వస్తాయని అన్నారు.

రాజీ సంప్రదింపులు కొనసాగుతాయా? అన్న ప్రశ్నకు ఇంకా కొనసాగటానికి వీలు లేదని చెప్పారు. మరికొంత సేపటికుక్కతిప్పుకొని, నామినేషన్ల ఉపసంహరణగడువు ముగిసేవరకూ సంధానాలు కొనసాగుతాయని చెప్పారు.

1965 లో కేరళలో ఏగత పట్టింపో అదే గత అన్ని రాష్ట్రాలలోనూ కమ్యూనిస్టులకు ఈ సారి తప్పదని వివరించారు.

జనవరి నుండి విమాన సర్వీసుల పెంపుదల

న్యూఢిల్లీ, డిసెంబరు 21

జనవరి 5 వ తేదీనుండి అధికంగా 900 మంది ప్రయాణీకులు ప్రయాణించుటకు వీలుగా ఇండియన్ ఎయిర్ లైన్స్ కార్పొరేషన్ వారు మరుతనంగా కొన్ని విమాన సర్వీసులను ప్రవేశ పెట్టనున్నారు.

[illegible] నడుస్తున్న నాలుగు కారవల్లి విమానాలకుగాను జనవరి 17 నుండి మరొక సర్వీసును ప్రవేశపెట్టనున్నారు. అదే తేదీన బొంబాయి, కలకత్తాలమధ్య మరొక బోయింగ్ సర్వీసును నెలకొల్పనున్నారు.

సభలు-సమావేశాలు

తూర్పు, పశ్చిమ ఆదిలాబాద్ జిల్లాల కమ్యూనిస్టు సభ్యుల సంయుక్త సమావేశం డిసెంబరు 25, 26 తేదీలలో ఉట్నూర్ తాలూకా జైనూరు గ్రామంలో జరుగుతుంది.

ఈ సమావేశంలో ప్రదేశ్ కమ్యూనిస్టు కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ పాల్గొంటారు.

సమితి సభ్యులందరూ సకాలంలో సమావేశానికి హాజరు కావాలి. 26వ తేదీన జైనూరులో బహిరంగ సభ జరుగుతుంది.

* * *

గన్నవరం తాలూకా కమ్యూనిస్టు సమితి సమావేశం డిసెంబరు 26 వ తేదీ పగలు 1 గంటకు గన్నవరం పార్టీ కార్యాలయంలో జరుగును. సభ్యులూ, ఆహ్వానితులు సకాలానికి రావాలి. జిల్లా కార్యదర్శి శ్రీ దాసరి హాజరవుతారు.

బసవపున్నయ్యగోష్ఠి

(1 వ పేజీ తరువాయి)

కమ్యూనిస్టుపార్టీ, మార్క్సిస్టుపార్టీల మధ్య సహకారముండే. రాష్ట్రంలో సుమారు 100 సీట్లు రెండు పార్టీలు కలిసి గెల్చుకోటానికి వీలున్నదనీ అందులో 60 సీట్లు వరకూ తమకు వస్తాయని అన్నారు.

రాజీ సంప్రదింపులు కొనసాగుతాయా? అన్న ప్రశ్నకు ఇంకా కొనసాగటానికి వీలు లేదని చెప్పారు. మరికొంత సేపటికుక్కతిప్పుకొని, నామినేషన్ల ఉపసంహరణగడువు ముగిసేవరకూ సంధానాలు కొనసాగుతాయని చెప్పారు.

1965 లో కేరళలో ఏగత పట్టింపో అదే గత అన్ని రాష్ట్రాలలోనూ కమ్యూనిస్టులకు ఈ సారి తప్పదని వివరించారు.

1,600 మంది మైసూరు ఇంజనీర్ల రాజీనామా

బెంగుళూరు, డిశంబరు 21

మైసూరు రాష్ట్రంలో గత నెలలో 1600 మంది జూనియర్ ఇంజనీర్లు మూకుమ్మడిగా రాజీనామా చేశారని నెలబోటీలు నిన్నటితో పూర్తి కావడంతో వారు వీరు పనులకు హాజరుకాలేదని జూనియర్ ఇంజనీర్ల సంఘం వర్గులు నేడిక్కడ తెలియచేశారు.

ఆ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలోని సంఘ సభ్యులందరూ నిన్ననే తమపై అధికారులకు జాబు ఇచ్చారు. నేటి నుంచి పనులకు హాజరు కావడంలేదని తెలియజేశారని పెద్ద జూనియర్ ఇంజనీర్ల వద్దనుంచి వచ్చిన టెలిగ్రాముల కట్టను పత్రికల వారికి చూపించి పై అంశం తెలియజేశారు.

మెడికల్ గ్రాడ్యుయేట్లతో సమానంగా తమ పని పరిస్థితులను అభివృద్ధి పరచాలని కోరుతూ జూనియర్ ఇంజనీర్లు గత నెలలో తమ రాజీనామాలను ప్రభుత్వానికి అందజేశారు.

జూనియర్ ఇంజనీర్ల పర్యవేక్షణ తమపై పని సమాచారం అందలేదని నేడిక్కడ మంత్రి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

స్టేట్ బ్యాంక్ సహకార సంస్థల ద్వారా ఆయనకు అమ్మకంలో సహాయం చేయుచున్నది

ఈ నాడు అతని విలువైన పనిడి పంట తక్షణం అమ్మకమగుటకు సర్వసిద్ధం. ఎందుకనగా స్టేట్ బ్యాంక్ సహకార-సంస్థల ద్వారా నకోల సహాయముతో బాధ్యత వహింప వూనుకున్నది.

ప్రతి సంవత్సరమున్ను 2000 కు మించిన బ్రాంచీలద్వారా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు దాని అనుబంధ బ్యాంకులు కో-ఆపరేటివ్ బ్యాంకులకే గాక యకాయకిగా సహకార-సంస్థలకు కూడా ఆర్థిక మరియు తదితర సహాయములను చేయుచున్నవి. మార్కెటింగ్ మరియు ప్రొసెసింగ్ సంస్థలు, చక్కెర ఫ్యాక్టరీలు, పారిశ్రామిక సహకార-సంస్థలు కొనేవారి టోకు అమ్మకపు స్టోర్లు (కన్సూమర్ హోల్‌సేల్ స్టోర్సు) మరియు తదితర ఇటువంటి వాటికి

స్టేట్ బ్యాంక్ సేవనిమిత్తం

లఘుపరిశ్రమకు పెద్దయెత్తు సహాయం

IPE A yars S 227 TL

శ్రేష్ఠమైన పొగాకు,

శ్రేష్ఠమైన రుచి



చార్మినార్ యొక్క విలువైన,

ముదురు గోధుమ రంగు పొగాకు కోసం చూడండి



చక్కనిసువాసన .... అద్వితీయమైనరుచి. ప్రత్యేకమైనది. మూడుసార్లు పర్యటనచేయ బడినది అయిన పొగాకు వాటిని చార్మినార్ కుయిస్తున్నాయి. అవి దానిని భారతదేశములో నూరు కోట్లు అమ్మకమయ్యే మొట్టమొదటి సిగరెట్టుగాను... మరియు ప్రపంచమంతటా అత్యధికముగా అమ్మకమయ్యే సిగరెట్లలో ఒకటిగా చేశాయి!

అద్వితీయమైనది చార్మినార్ -ఇండియాలో ఘనతవహించిన సిగరెట్

వజీర్ సుల్తాన్ తయారి

అఖిలభారత బాల్ బాడ్మింటన్ పోటీలకు హైద్రాబాద్ టీములు

పురుషుల టీముకు వజీద్‌పాషా కెప్టెన్‌గా ఎన్నిక

హైద్రాబాద్, డిసెంబరు 22

డిసెంబరు 25 నుండి మంచెస్టర్‌లో జరగనున్న 12వ జాతీయ బాల్ బాడ్మింటన్ పోటీలలో పాల్గొంటున్న హైదరాబాద్ పురుషుల టీముకు వజీద్ పాషా నాయకత్వం వహిస్తాడు.

పురుషులు

వజీద్‌పాషా (కెప్టెన్) ఇక్బాల్ (వైస్ కెప్టెన్) కోదండరామయ్య, కె. వి. యస్. కృష్ణమూర్తి, సైయ్యద్ హమీదుద్దీన్, ఆర్. జాన్, మహాయిలు పాల్గొంటున్నారు.

స్త్రీలు

సుల్తానా (కెప్టెన్) విజయలక్ష్మి, హేమలత, ఇందిర, నాజీమా, వత్సల పాల్గొంటున్నారు.

బాలురు

అక్బర్ (కెప్టెన్) పాండిదాసు, రాజగోపాల్, వెంకటేశ్. పద్మనాభరెడ్డి, రమేష్ బాబులు పాల్గొంటున్నారు.

శ్రీ సి. యస్. ప్రభాకరరావు ఈ టీములకు కోచింగుగా వ్యవహరిస్తారు.

సత్తెనపల్లిలో బాల్ బాడ్మింటన్ పోటీలు ప్రారంభం

సత్తెనపల్లి, డిసెంబరు 21

డా. కొడాలి రంగారావు జెండా నెగరవేయటంతో పత్రి నరసింహారావు మెమోరియల్ బాల్‌బాడ్ మింటన్ అటలు పోటీలు 19 వ తేదీన ప్రారంభమయినవి. శ్రీ శరత్యయ్య గుప్త హిందూ హైస్కూలు హెడ్ మాస్టరు శ్రీ పుట్టి ఆదిరాయుడు ఈ సందర్భములో క్రీడాకారులకు ప్రజలకు స్వాగతం చెప్పారు. మొదటి 63 టీములు ఈ పోటీల్లో పాల్గొంటున్నాయి. రాష్ట్రంలో పేరుమోసిన అబ్బాయిలు శ్రీ భావనారాయణ, శ్రీ అహ్మదులాఖాన్, శ్రీ కుమార్ మొదలయినవారు లోర్నమెంటులో పాల్గొంటున్నారు. వారి ఆటచూడ్డానికి స్థానిక ప్రజలు ఎంతో ఉత్సాహంతో ఎదురుచూస్తున్నారు. (వి. వి.)

అఖిలభారత హాకీ పోటీలు

జబల్‌పూర్, డిసెంబరు 22

1967 జనవరి 1 వ తేదీనుండి అఖిలభారత కాప్టెన్సీ గోల్డుకప్ హాకీ పోటీలు జబల్‌పూర్‌లో జరగనున్నవని నిర్వాహక కార్యదర్శి శ్రీ ఖన్నా తెలియజేస్తున్నారు.

కొలంబో బాస్కెట్‌బాల్ పోటీలకు భారతీయ టీములు

కొలంబో, డిసెంబరు 22

జనవరి 13 నుండి కొలంబోలో జరగనున్న బాస్కెట్‌బాల్ పోటీలలో పాల్గొనమని వచ్చిన ఆహ్వానాన్ని అనుసరించి 4 భారతీయ బాస్కెట్‌బాల్ టీములు పాల్గొనబోతున్నవి.

పోటీలలో పాల్గొనే భారతీయ టీములు. 1. కంబైన్డ్ సర్వీసెస్ జాతీయ ఛాంపియన్స్ 2 మైసూర్ (3) మద్రాసు (4) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల టీములు.

ఈ పోటీలు 6 రోజులపాటు జరుగనున్నవి. జనవరి 18 వ తేదీన ఫైనల్స్ జరుగుతాయి.

అఖిలభారత వైట్ లిఫ్టింగ్, శరీర సౌష్టవ పోటీలు

జబల్‌పూర్, డిసెంబరు 22

జబల్‌పూర్ విశ్వవిద్యాలయంవారు డిసెంబరు 30 నుండి జనవరి 1 వ తేదీ వరకు అఖిలభారత వైట్ లిఫ్టింగ్, శరీర సౌష్ఠవ పోటీలను నిర్వహించబోతున్నారని జబల్‌పూర్ విశ్వవిద్యాలయ పిటికల్ డైరక్టర్ శ్రీ సి. యస్. పాథోర్ తెలియజేస్తున్నారు.

ఆగ్రా, బరోడా, మైసూర్, ఆంధ్రా, ఉస్మానియా, ఇండోర్, ఎర్కడు, పంజాబ్, మద్రాస్, అలిగఢ్, లక్నో, కురుక్షేత్ర, పూనా, బొంబాయి, జోధపూర్, ఉత్కల్, రాజస్థాన్, లక్నో, జబల్‌పూర్ విశ్వవిద్యాలయాల నుండి టీములు పాల్గొంటున్నవి.

అఖిలభారత పొగు గరుల వారి పోటీలు

కోల్కతా, డిసెంబరు 21

జనవరి 7, 8 తేదీలలో ఇక్కడ జరగనున్న అఖిలభారత పొగు గరుల వారి పోటీలలో బీహార్, ఒరిస్సా, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్ పొగుగరుల టీములు పాల్గొంటున్నవి.

కేంద్ర కార్మికమంత్రి శ్రీ జగజీవన్‌రామ్ ఈ పోటీలను ప్రారంభిస్తారు. పొగుగరుల సంక్షేమ కమిషనర్ శ్రీ యస్. కె. సిద్ధా అధ్యక్షత వహిస్తారు.

నిరుద్యోగ పొగుగరులవారు ఈ పోటీలను అనిమ్యం వహిస్తారు.

శ్రీ సంత్ ఫతేసింగ్ 8 పౌన్ల బరువు తగ్గుదల

అమృతసర్, డిసెంబరు 21

శ్రీ సంత్ ఫతేసింగ్ నేడు రెండుపౌనుల బరువును కోల్పోయారు. అతని బరువు ఇప్పుడు 224 పౌనులున్నది. ఇప్పటికి మొత్తం 8 పౌన్ల బరువును కోల్పోయారు.

సంత్‌యొక్క రక్తపోటు 155-94 ఉన్నది. నాడి నిమిషానికి 102 సార్లు కొట్టుకొనుచున్నదని డాక్టరు తెలియజేశారు.

ప్రభుత్వ వైద్య కళాశాల ప్రొఫెసర్ హర్‌చరన్‌సింగ్ మరి ఇద్దరు డాక్టర్లతో కలసి నేటి సాయంత్రం సంత్‌ను పరీక్షించగా శ్రీ సంత్ బలహీనంగా వున్నారని తెలియజేశారు. రాత్రి 8 గంటలవరకు నిద్ర పట్టలేదు.

ప్రధానికి యోగరాజ్ లేఖ

చండీఘర్, డిసెంబరు 21

శ్రీ సంత్ ఫతేసింగ్ దీక్షకు వ్యతిరేకంగా నిరాహారదీక్షను కొనసాగిస్తున్న శ్రీ యోగిరాజ్ సూర్యదేవ్ నేడు 6 వ రోజులో ప్రవేశించారు. హరియానా, పంజాబ్ ప్రతిపత్తిని నిలబెట్టాలని ఆయన ప్రధానికి లేఖ వ్రాశారు.

సంత్ కోర్కెలపై ప్రభుత్వ నిర్ణయాలు ననుసరించి తన తదుపరి పరిణామాలు ఆధారపడి వుంటాయని అన్నారు. సంత్ కోర్కెలను ప్రభుత్వం అంగీకరించినట్లయితే తీవ్ర పరిణామాలను ఎదుర్కొనవలసి వుంటుందని ఆయన హెచ్చరించారు. ఆయన ప్రధానికి వ్రాసిన లేఖ బయటపడనీ నేడిక్కడ ఎత్తివేతలకు పిలుపులు చేశారు.

సంత్ దీక్ష ననుసరించి ప్రధాని చేసిన ప్రకటనను ఆయన తన హర్షాన్ని వ్యక్తం చేశారు.

ఈ రోజు అర్ధరాత్రికి శ్రీ యోగిరాజ్ 10 పౌనుల మాంసాన్ని కోల్పోయారు. అతను కొంత బలహీనంగా వున్నప్పటికీ హుషారుగానే వున్నారు.

జాతీయ సిక్కుపార్టీ సమావేశం

చండీఘర్, డిసెంబరు 21

పంజాబ్, హరియానాలకు చెందిన జాతీయ సిక్కుపార్టీ అత్యవసర సమావేశం నేడిక్కడ జరిగింది

రాజకీయ సమస్యలకొరకు మత పీఠాలలో నిరాహారదీక్షలను కొనసాగించటాన్ని వారు నిరసించారు.

ప్రభుత్వం వత్తిడి నుపయోగించి ఇటువంటి చర్యలను నిరుత్సాహ పరచాలని కోరారు.

జైన నాయకుని విమర్శ

న్యూఢిల్లీ, డిసెంబరు 21

అకాలీదళ నాయకులు సంత్ ఫతేసింగ్ ప్రాణోపవేశాన్ని విమర్శిస్తూ, జైన మత నాయకుడు ముని సుశీల్ కుమార్ నేడిక్కడ ఒక ప్రకటన చేశారు.

ఫతేసింగ్‌చర్య ఆయనకు వ్యక్తిగతంగా గాని, దేశానికిగాని ఉపయోగకరం కాదు. జీవప్రజల అభ్యున్నతి కాంక్షిస్తున్నది కోసం కృషి చేసేకంటే వాడికైన కోర్కెలకోసం యిలాంటి చర్యకు దిగడం సంత్‌ఫతేసింగ్ లాంటివారికి తగదు అని ఆయన అన్నారు.

కలకత్తాలో 5 గురు రేపు కార్మికుల అరెస్టు

కలకత్తా, డిసెంబరు 21

కిడ్డర్‌పూర్ ప్రాంతంలోని రేపు కార్యాలయంపై వెయ్యిమంది రేపు కార్మికులు రాళ్ళు రువ్వి ఆరుగురు అధికారుల్ని గాయపరచారని ఒక కారుమరియు తగలబెట్టారనీ పోలీసువర్గాలకథనం. ఆ కార్మికులు కొద్ది అధికారులను కూడా తగలబెట్టారని పోలీసులు ఆరోపిస్తున్నారు. పోలీసులు లాఠీఛార్జి జరిపిన అనంతరం ఆ కార్మికులు చెదిరి పోయారు. ఈఘటనల ననుసరించిన 5 గురిని అరెస్టుచేశారు.

అనేకమంది అధికారిక కార్మికుల సర్వీసును పునరుద్ధరిస్తూ నోటీసులు పంపడంతో వారు ఆగ్రహావేశులై పైవిధంగా ప్రవర్తించారని పోలీసులు తెలియపరుస్తున్నారు.

విమాన ప్రయాణాలకు అపరోధం కలిగిస్తున్న హెగమంచు

కలకత్తా, డిసెంబరు 21

దండం విమానాశ్రయంపైన, పరిసర ప్రాంతాల్లోను పొగమంచు దట్టంగా కప్పబడి వున్నందువలన నేటి పువయం 1½ గంటలు ఆలస్యంగా విమాన ప్రయాణాలు ప్రారంభమైనవి.

ఢిల్లీ, బొంబాయి, అస్సాం, భాట్మండు, తదితర ప్రాంతాలకు బయలుదేరవలసిన భారతీయ 8 విమానాలు ఆలస్యంగా బయలుదేరినవి.

చావన్ వదకు ఖాల్సా దివాన్ ప్రతినిధివర్గం

న్యూఢిల్లీ, డిసెంబరు 21

ఖాల్సాదివాన్ అధ్యక్షుడు శ్రీయూజిత్‌సింగ్ మజీతియా, యం. పి. నాయకత్వాన ఎనిమంది ప్రతినిధులు కేంద్ర హోంమంత్రి శ్రీ వై. బి. చావన్‌ను, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజును నేడిక్కడ కలుసుకొన్నారు.

హోంమంత్రి చావన్ వెంటనే కలుగజేసుకుని నిరశనవ్రతం చేస్తున్న సంత్ ఫతేసింగ్‌ను కాపాడ వలసిందిగా వారు అర్థించినట్లు తెలుస్తోంది.

కాను వారి దృక్పథాన్ని తెలుసుకొని, ఫతేసింగ్ నిరశన దీక్ష విషయంలో ప్రభుత్వ విధానాన్ని వారికి తెలియజేశాననిహోంమంత్రి చావన్ పి. టి. ఐ. కి తెలియజేశారు.

ఫతేసింగ్ అనుసరిస్తున్న పద్ధతిని తాను ఆమోదించడంలేదనీ, పంజాబు హ్యాన్డ్ ముఖ్యమంత్రులు సమావేశపరచి వారు ఒక అభిప్రాయానికి వచ్చేటట్లు చెయ్యవలసిందిగా చావన్ తమకు చెప్పినట్లు ప్రతినిధి వర్గంలోని ఒక సభ్యుడు తెలియజేశారు.

ఆ విషయంలో కేంద్ర ప్రభుత్వం కలగజేసుకోలేదని కూడా చావన్ చెప్పినట్లుతెలిపుతూ జేశారు.

శ్రీకాకుళం, కాకినాడల నుండి పార్వతీపురం నూతనంగా ఆర్. టి. సి. వారు ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసును ఏర్పాటు చేస్తున్నారు.

ఫ్రాన్సులో వామపక్ష ఐక్య సంఘటన

వచ్చేఎన్నికల్లో డిగోల్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటానికై ఆవిర్భావం

పారిస్, డిసెంబరు 22

ఫ్రాన్సులో వచ్చే సంవత్సరం మార్చిలో జరగనున్న ఎన్నికల్లో పోటీ చేయడానికి వామపక్ష ఐక్య సంఘటన ఏర్పడింది

ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ, తదితర అతివాద పక్షాలు ఈ ఐక్య సంఘటనలో భాగస్వాములుగా వున్నాయి.

ఈ సంఘటన నిన్న తమ ఒప్పందాన్ని గురించి ప్రకటించింది.

ఫ్రాన్సులో ఏకవ్యక్తి పాలనకు వ్యతిరేకంగా పోరాడడం తమ లక్ష్యాలలో ఒకటని ఈ ఐక్య సంఘటన స్పష్టం చేసింది.

ఫ్రాన్సులో గాలిస్టు పరిపాలనను అంతం చేయడం తమ ధ్యేయమని పేర్కొన్నది.

అయితే ఈ వామపక్ష ఐక్య సంఘటనలోని పార్టీలకు అనేక విదేశాంగ సమస్యలపై అభిప్రాయ భేదాలు వున్నాయనీ, అయినప్పటికీ ఈ ఉమ్మడి పోరాటంలో అవేవి అవరోధం కాజాలవనీ పేర్కొన్నది.

70 మంది బ్రిటిష్ అధికారులు స్వదేశానికి పయనం

అస్సాం, బెంగాల్ టీతోటల్లో పనిచేసే అధికారులు

గౌహతి, డిసెంబరు 21

రూపాయి విలువ తగ్గింపు వలన, ఎక్కువ పన్నులు విధిస్తున్నందువలన తమ వేతనాలు తగినంతగా లేవని అస్సాంలోని టీతోటలలో పని చేస్తున్న 50 మంది బ్రిటిషు అధికారులు, ఉత్తర బెంగాల్ టీతోటలలోని 20 మంది బ్రిటిషు అధికారులు ఈ నెల మొదటివారంలో బొంబాయి నుండి వారి స్వదేశానికి వెళ్ళిపోయినట్లు టీ తోటల అధికారుల ద్వారా ఈ వార్త తెలియవచ్చింది.

మార్చినెల ఆనంతరం మరి 50 మంది బ్రిటిషు అధికారులు ఈ దేశం విడిచి తమ దేశం వెళ్ళనున్నట్లు తెలుస్తున్నది.

అస్సాంలో మొత్తం 400 మంది, ఉత్తర బెంగాల్‌లో 200 మంది బ్రిటిషు అధికారులు టీ తోటలలో పనిచేస్తున్నారు.

అస్సాంలో వున్న 746 టీ తోటలలోగాను 267 బ్రిటిషు యాజమాన్యాన నడుస్తున్నవి.

మదురై సమీపంలో రైలు, లారీ ఢీ

మదురై, డిసెంబర్ 21

దక్షిణ రైల్వే మండలంలోని మదురై-బోడినాయకనూర్ విభాగంలో కంకర తోని మదురై వైపు వెళుతున్న రైలు ఒక లారీతో ఢీకొన్నది. ఈ సంఘటన మదురైకి ఒక మైలు దూరంలో సంభవించింది.

డిసెంబరు 21 న మృతి చెందిన విజయవాడ వాస్తవ్యులు శ్రీ పద్మవ పాపయ్య

కాంబోడియాతో సియోల్ తెగతెంపులు

సియోల్, డిసెంబరు 21

దక్షిణకొరియా ప్రభుత్వం నేడు కాంబోడియాతో రాయబారసంబంధాలు త్రెంచి వేసుకుంటూ ప్రకటించింది.

నాంపెన్‌లోని తమ కాన్సుల్ కార్యాలయాన్ని వెంటనే మూసివేయడానికికూడా దక్షిణకొరియా నిర్ణయించింది.

కాళహస్తి మునిసిపాలిటీ యొక్క 1961-65 సంవత్సరాల రికార్డు సంతృప్తికరంగా వున్నదని ప్రభుత్వంవారు అంగీకరించారు.

గవర్నరుపేటలో స్టేట్ బ్యాంకు బ్రాంచి ప్రారంభం

శ్రీ కె. యల్. రావుచే

విజయవాడ, డిసెంబరు 21

విజయవాడ గవర్నరుపేటలో నేటి ఉదయం 10 గంటలకు స్టేట్‌బ్యాంక్ బ్రాంచికి కేంద్ర నీటిపారుదల, విద్యుత్ శాఖా మంత్రి శ్రీ కె యల్. రావు ప్రారంభోత్సవం జరిపారు.

ఈ సభలో శ్రీ రావు ప్రసంగిస్తూ దేశాభివృద్ధిలో బ్యాంకులు అత్యంత ప్రధానమైన పాత్ర వహిస్తున్నాయని, వ్యవసాయ ఉత్పత్తిని పెంచడానికి రైతులకు అప్పులుయివ్వడంలో బ్యాంకులు సహకరించి దేశ ఆహార సమస్యను తీర్చడానికి కోర్చుకోవాలని అన్నారు.

ఈ సభలో స్టేటుబ్యాంకు కార్యదర్శి, కోశాధికారి శ్రీ వరదాచారి స్వాగతం చెప్పారు.

శ్రీ ఎ. కె. మోహనరావు వందన సమర్పణతో ప్రారంభోత్సవ కార్యక్రమం ముగిసింది.

ఈ బ్రాంచి గాక విజయవాడ పాత బస్తీలో ప్రధాన స్టేటుబ్యాంకు ఉన్నది. ఇటీవలనే పటమటలో ఒక బ్రాంచిని ప్రారంభించారు. (వి. వి.)

నేడు బెజవాడలోని వివిధ కార్యాలయాల్లో పని చేస్తున్న 119 మంది జూనియర్ ఇంజనీర్లు నేడు పనికి హాజరుకాలేదు.

2 వ వారం
నవరంగ్ - విజయవాడ
రోజూ 3 ఆటలు
ఆదివారం ఉదయం ఆట కూడా కలదు.

నేడే చూసి ఆనందించండి



సీక్రెట్ ఏజంట్
FX-18
(సినిమా స్కోప్ కలర్)

Suvarna



అఖిలభారత జిల్లా ఛాంపియన్ షిప్ సంపాదించిన బాలిక

అగిరిపల్లి, డిసెంబరు 21

కృష్ణాజిల్లా సెకండరీ పాఠశాలల స్పోర్ట్సు అసోసియేషన్ ఆధ్వర్యమున యానెం 5-6 తేదీలలో బాలికల ఆటల పోటీలు బందరులో జరిగినవి. అగిరిపల్లి హైస్కూలు విద్యార్థిని కుమారి ఎన్. శేషకుమారి 13 పాయింట్లు సంపాదించి జిల్లా ఛాంపియన్ షిప్ సంపాదించుకున్నది.

సర్వీసెస్ లాన్ టెన్నిస్ పోటీలు

న్యూఢిల్లీ, డిసెంబరు 22

డిసెంబరు 25 నుండి 31 వ తేదీ వరకు 1966-67 సర్వీసెస్ లాన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలు ఇక్కడ జరగనున్నవి.

నౌకా దళం, విమాన దళం, మధ్య, తూర్పు, దక్షిణ, పశ్చిమ సైనిక దళాల టీములు ఈ పోటీలలో పాల్గొననున్నవి.

క్రికెట్ పోటీకి హైద్రాబాద్ రేడియో ప్రత్యక్ష వ్యాఖ్యానం

హైదరాబాద్, డిసెంబరు 22

హైద్రాబాద్‌లోని లాల్‌బహదూర్ స్టేడియంలో డిసెంబరు 24, 25, 26 తేదీలలో ఆస్ట్రేలియా, భారతీయ పాఠశాలల జట్లమధ్య జరగనున్న రెండవ క్రికెట్ టెస్ట్ మ్యాచ్ యొక్క ప్రత్యక్ష వ్యాఖ్యానాన్ని హైదరాబాద్ రేడియో కేంద్రం ప్రసారం చేయనున్నది.

119 పరుగులకు ఆస్ట్రేలియా జట్టు ఆలౌట్

మద్రాసు, డిసెంబరు 22

ఆస్ట్రేలియా భారతీయ పాఠశాలల టీముల మధ్య మద్రాసులో జరుగుతున్న క్రికెట్ టెస్ట్ మ్యాచ్ మూడవరోజు ఆటలో తమ మొదటి ఇన్నింగ్స్‌లో నేటి మధ్యాహ్న విరామసమయానికి 30 నిమిషాలకు యిరువైగా ఆస్ట్రేలియాజట్టు 119 పరుగులు చేసి మొత్తం అవుటయ్యాయి.

భారతీయ పాఠశాలల జట్టు 251 పరుగులు చేసిన విషయం పాఠకులకు విదితమే. (కెప్టెన్ 30, సిరాకర్ 4-31, మన్ జూర్ ఆలి 3-7)

ఆస్ట్రేలియా జట్టు ఆధిక్యంగా తమవాత నిరామ సమయానికి భారతీయ పాఠశాలల జట్టు రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించి 23 పరుగులు చేసింది. ఒక వికెట్టుమాత్రం నష్టపోలేదు.

ప్రాథమిక సహకార తనఖా బ్యాంకుల అధ్యక్షులకు సన్మానం

హైద్రాబాద్, డిసెంబరు 21

ఆంధ్రప్రదేశ్ కోఆపరేటివ్ యూనియన్ సుహృన్మిత సంవత్సరంలో రాష్ట్రంలోని ప్రాథమిక సహకార భూమి తనఖా బ్యాంకుల అధ్యక్షులనిన్న ఇక్కడ సన్మానం జరిగింది.

ఈ సభకు శ్రీ మోదుపాటి అధ్యక్షత వహించారు.

ఆంధ్రప్రదేశ్ కోఆపరేటివ్ సెంట్రల్ లాండ్ మార్టిగేజ్ బ్యాంక్ అధ్యక్షులు శ్రీ కె. వెంకటరెడ్డి సభలో మాట్లాడుతూ రాష్ట్ర సహకార యూనియన్ నిరపేక్షమైన, సక్రమమైన లక్ష్యాలు వున్నవని, పేర ప్రజాస్వామికం జీవనధారయిని అభివృద్ధిచేసి, మిగతా సంస్థలను లేకుండాచేసి, ఆర్థిక స్వతంత్రతను కోల్పోవటం సహకార ఉద్యమ లక్ష్యమని అన్నారు.

స్వతంత్రపార్టీ పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి గాయత్రీదేవి రానున్న సార్వత్రిక ఎన్నికలలో అసెంబ్లీకి పోటీ చేయనున్నట్లు తెలుస్తున్నది.

నేడే విడుదల!
నీలాప్రొడక్షన్స్
అడవియోధుడు
రచన: అనిసెట్టి నిర్మాణ: కె. జే. మోహన్ దర్శకత్వం: పి. సుబ్రహ్మణ్యం
స్టూడియో మెర్రీలాండ్ * పూర్ణా రిలీజ్

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరఫున పబ్లిషర్, ప్రింటర్, అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు, ప్రధాన సంపాదకులు: పేరుపూడి బలరామమూర్తి. ముద్రణ: స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ-4.